



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 30, జూలై, 2025


# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఎంత వేగంగా ఇల్లు పూర్తి చేస్తే, అంతే వేగంగా ప్రతివారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు జమ
- అర్హులందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం సూర్య బ్యూరో : ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను మంగళవారం తనిఖీ చేశారు.

2లో

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

- వైభవంగా ముగిసిన జిల్లా మహాసభలు
- సభల్లో పలు తీర్మానాలు ఆమోదం
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి
- స్థానిక ఎన్నికల్లో బఖ్యంగా ముందుకు సాగుదాం
- బలమైన కేంద్రాల్లో సత్తాచాటుదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా




కొత్తగూడెం ఆర్సి, సూర్య(మేజర్ న్యూస్) - ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన ఎజెండా అని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎవ్వరితోనైనా పోరాటం చేసేందుకు సిద్ధమని ఆ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పేర్కొన్నారు. మంగళవారం శేషగిరి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఈనెల 26,27 తేదీల్లో సిపిఐ జిల్లా 3వ మహాసభలు అత్యంత ఘనంగా జరిగాయని, ఆ మహాసభల్లో 30 మందితో జిల్లా కార్యవర్గాన్ని, 79 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. మహాసభల కంటే ముందే 22 రెవెన్యూ మండలాలు, 3 మున్సిపాలిటీలు, 1 నగరపాలక సంస్థ పరిధిలో 713 గ్రామశాఖల మహాసభలు జరిపామన్నారు. జిల్లా వ్యాప్తంగా సిపిఐలో 13474 మంది శాశ్వత ప్రాథమిక సభ్యత్వం కలిగిన వారు ఉన్నారని, జాతీయ నాయకత్వ సూచనల మేరకు కమిటీలో 10 శాతం యువతకు, మరో 10 శాతం మహిలకు ప్రాధాన్యత కల్పించామని, మహాసభ వేధికగా 49 తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. 2వ పేజీలో...




# నేడు ఎలైట్ ఎస్2 ఫార్మా సర్జికల్స్ గొప్ప ప్రారంభం

ఖమ్మం వైద్య విభాగం సూర్య : నేడు ఖమ్మం మయూరి సెంటర్లో ని ప్రొఫెషనల్ ప్లాజా లో రేగళ్ల కృష్ణ ప్రసాద్ (కెపి) ఆధ్వర్యంలో ఎలైట్ ఎస్2 ఫార్మా మరియు సర్జికల్స్ ను అత్యంత గ్రాండ్ గా ఓపెన్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ (కెపి) మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా డిస్ట్రిబ్యూటర్ ని నడుపుతున్నామని ఇప్పుడు ప్రముఖ ఫార్మా కంపెనీలు అయినటువంటి సిప్లా, అబ్బొట్, మరియు హెటిరో లూపిన్ మరియు సర్జికల్ విభాగంలో ప్రముఖ కంపెనీ అయినటువంటి హెల్తియం మెడ్ టెక్ సూచర్ మెటీరియల్ కంపెనీ ల తోపాటు పలు రకాల బ్రాండ్ కంపెనీ ల మందులు అతి తక్కువ ధరలో నాణ్యమైన అన్ని రకాల మందులు మా డిస్ట్రిబ్యూటర్ లో అందుబాటులో ఉంటాయి అంతే కాకుండా ప్రస్తుత అవసరాలు మరియు రా నున్న అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని హోల్ సేల్ మరియు రిటైల్ లను కూడా ప్రారంభించడం జరుగుతుంది హోమ్ డెలివరీ కూడా అందుబాటులో ఉంది ఇంకా కనుక ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు






# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దందా




- సెలవు దినాల్లో ఇసుక తోలకాలకు అనుమతులు ఏంటి?
- ఇందిరమ్మ ఇళ్ల ఇసుక రవాణాపై ఆర్డీవో, జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక లభ్యత లేని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల నుంచి ఇసుకను తోలుకునేందుకు అనుమతులు కల్పించాలని కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆయా మండలాల అధికారులకు ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంతోనే ఆళ్ళపల్లి మండలం రాయిపాడు గ్రామం కిన్నెరసాని పరివాహక ప్రాంతంలో ర్యాంప్ నుంచి ఈనెల రెండో వారం నుండి ఇసుక ట్రాక్టర్ల ద్వారా ఇల్లందు పట్టణంలో మంజూరైన 108 ఇందిరమ్మ ఇళ్లకు, ఇంటికి 8 ఇసుక ట్రిప్పుల చొప్పున తోలడానికి ఓ ఆంధ్రా గుత్తేదారుకు అనుమతులుపై అధికారుల ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

2లో



# ఖమ్మంలో కాషాయం జోష్..!

- రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం
- వంద కార్లతో భారీ కాన్వాయ్
- కూసుమంచి శివాలయంలో పూజలు
- ఖమ్మం వీధుల్లో బైక్ ర్యాలీ సందడి
- అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి
- మేధావులతో సమకాలీన అంశాలపై చర్చ
- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు
- పార్టీ కార్యాలయ ప్రారంభంతో కొత్త శకం

7లో



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి





ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్‌లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్లేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఇవో దీక్షా రైనా, రఘునాథపాలెం తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దందా

మొదటి పేజీ తరువాయి





ఈ క్రమంలో ఆ ఆంధ్రా గుత్తేదారు ఇల్లెందులో ఉన్న ఓ వ్యక్తి, అతని గుమాస్తాల సహకారంతో రాయిపాడు రీచ్ నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తోలకాలు ఇల్లందుకు జరుగుతున్నాయి. ఈ తోలకాలకు స్థానిక రెవెన్యూ శాఖ సిబ్బంది నిఘా లేకపోవడంతో ప్రభుత్వ పనిదినాలు, సెలవు రోజుల్లో సైతం ఇసుక రవాణా కొనసాగుతోంది. ఇదే అదనుగా ఇల్లందు ఇసుక అక్రమ రవాణా చేసే బకాసురుడికి అదునుగా మారింది. ట్రాక్టర్, ట్రాలీకి నెంబర్ ప్లేట్లు లేని వాటిని పదిలో పదకొండులా కలిపి నడుపుతూ ఇసుక అక్రమ రవాణా కు పాల్పడుతున్నాడని తెలుస్తుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం మాటున అక్రమంగా ఇల్లందు, ఖమ్మం, చుట్టు పక్కల, పై నగరాలకు సైతం ఇసుకను ఇల్లందు వాసి, అతని గుమస్తా కలిసి డంపింగ్ చేసుకుని, అధిక రేట్లకు అమ్ముకుని కోట్ల సొమ్ము అక్కడి చోటా మోటా నాయకుల అండదండలతో దండుకుంటున్నాడనే ఆరోపణలు మండలంలో వినిపిస్తున్నాయి. ఈ ఇసుక బకాసురుడు ఇసుక అవసరమైన ప్రతీ ప్రభుత్వ పథకాలను అడ్డు పెట్టుకొని పాలకుల అండదండలతోనే ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నాడని, దీనికి స్థానిక ప్రభుత్వ అధికారులు సైతం పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు, ఆరోపణలు మండలంలో వినిపిస్తున్నాయి. దీనికి ఇటీవల ఇల్లందుకి ప్రభుత్వ పథకాలకు వెళ్లిన ఇసుక రవాణాలో ఆ వ్యక్తి పాత్రే నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అక్రమ రవాణా నేపథ్యంలోనే రెవెన్యూ అధికారులకు సెలవురోజైన ఆదివారం సైతం "ఇందిరమ్మ ఇళ్లు" పేరుతో ఆళ్ళపల్లి మండల పరిధిలోని రాయిపాడు గ్రామ సమీపంలో ఇసుక ర్యాంప్ నుంచి 10 ట్రాక్టర్లు ఇల్లందు పట్టణం నుండి వచ్చాయి. అందులో 8 ట్రాక్టర్లు ఇసుక నింపుకుని ఇల్లందు తీసుకెళ్లగా, చివరి రెండు ట్రాక్టర్ల సంబంధిత పత్రాలు, ట్రాక్టర్లను స్థానిక మీడియా పరిశీలించగా ఆళ్ళపల్లి రెవెన్యూ శాఖ ఇచ్చిన టోకెన్‌లో ఉన్న ట్రాక్టర్ నెంబర్, ఇసుక ర్యాంప్ ప్రదేశంలో ఉన్న ట్రాక్టర్ నెంబర్ వేరు వేరుగా ఉన్నాయి. అదేవిధంగా టోకెన్‌లో డ్రైవర్ సెల్ నెంబర్, ర్యాంప్ వద్ద ఉన్న డ్రైవర్లు, సెల్ నెంబర్లు వేరు వేరుగా ఉన్నాయి. ట్రాక్టర్ ఇంజన్, ట్రాలీ నెంబర్‌లకు సైతం పొంతన లేకుండా ఉన్నాయి. ఇసుక తోలకాలు ప్రారంభమైన నాటి నుంచి ఇల్లందు నుంచి వచ్చిన ట్రాక్టర్లకు సగానికి పైగా నెంబర్ ప్లేట్లు గాని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఫ్లెక్సీ గాని లేకుండా వచ్చిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా ఆళ్ళపల్లి మండలం కిన్నెరసాని నుంచి పోయిన ఇసుక ఇల్లందులో జేకే కాలనీ సీఈఆర్ క్లబ్‌లో ఒకే చోట డంప్ చేస్తున్నారనే అభియోగాలు సైతం ఉన్నాయి. కాంట్రాక్టర్ ఆంధ్రాకు చెందిన వ్యక్తి అయితే ఆయనతో ఇల్లందు స్థానికులు కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకం మాటున ఇసుక అక్రమ రవాణా వ్యాపారం జరుగుతోందని ఇల్లందు నుంచి విశ్వసనీయ సమాచారం. ఇల్లందుకు చెందిన ఒకే వ్యక్తి ఇసుక అవసరమైన ప్రతీ ప్రభుత్వ పథకాన్ని అడ్డు పెట్టుకొని ఆళ్ళపల్లి మండలం నుంచి తీసుకెళ్ళి అధిక రేట్లకు అమ్ముకుని ఇసుక దందా చేస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఒక ట్రాక్టర్ ను ఆళ్ళపల్లి మీడియా పట్టుకొని, టోకెన్సు ఇచ్చి పట్టపగలు నిద్రపోతున్నట్టు ఉన్న స్థానిక రెవెన్యూ శాఖకు పొంతన లేని టోకెన్ ఫోటో, ట్రాక్టర్ ఫోటో పెడితే గాని స్పందించి ఆ ట్రాక్టర్‌ను సీజ్ చేసిన వైనం, స్థానిక ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజా, ఆదివాసీ సంఘాలకు అనుమానాలకు తావిచ్చేలా ఉంది. కాగా, సీజ్ అయిన ట్రాక్టర్ ను రెవెన్యూ శాఖ టోకెన్ మారిందని అక్రమ ఇసుక రవాణాను కప్పిపుచ్చుతారా? లేదా? అనేది మంగళవారం వరకూ రాయిపాడు, ఆళ్ళపల్లి మండల ప్రజలకు వేచిచూడాల్సిందే! ఇప్పటికైనా ఆళ్ళపల్లి మండల కిన్నెరసాని, జల్లేరు వాగుల పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకాసురులపై సంబంధిత ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని, ప్రభుత్వ పథకాలకు ఇసుక రవాణా సవ్యంగా సాగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను స్వయంగానే అడ్డుకుంటామని స్థానికులు, నాయకులు, ఆదివాసీ సంఘాల నాయకులు చెబుతున్నారు. వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకాసురులపై సంబంధిత ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని, ప్రభుత్వ పథకాలకు ఇసుక రవాణా సవ్యంగా సాగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను స్వయంగా అడ్డుకుంటామని స్థానికులు, నాయకులు, ఆదివాసీ సంఘాల నాయకులు చెబుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

మొదటి పేజీ తరువాయి

ఇందులో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీ జలాలు జిల్లాలోని ప్రతి ఎకరాకు అందించాలని, కొత్తగూడెం, ఇల్లెందుల్లో ఓపెన్ కాస్టు బొగ్గు గనులను తక్షణమే ప్రారంభించాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో కళాక్షేత్రాలు నిర్మించాలన్నారు. నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించుకోవాలని, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ బకాయిలు విడుదల చేయాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని డిమాండ్ చేసారు. పేదల సాగులో ఉన్న మిగులు పోడు భూములకు పట్టాలివ్వాలని, జాతీయ ఉపాధిహామీ పథకంలో 200 పనిదినాలు, రోజుకు రూ.600 చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, జర్నలిస్టులు, అడ్వకేట్లకు నామినల్ ధరకే ఇండ్ల స్థలాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. స్వామినాథన్ కమీషన్ మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలకు విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, మహిళ రక్షణ చట్టాలు, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తెలంగాణ ఉద్యమ కారులకు 200 గజాల ఇల్లు, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరీ చేయాలన్నారు. అశ్వారావుపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్, ఆర్టీసి డిపో, హార్టీకల్చర్ యూనివర్సిటి, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని, పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారం, కేటీపిఎస్లో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసి వరద ముంపు నుండి గ్రామీణ ప్రాంతాలకు రక్షణ కల్పించాలనే తీర్మానాలతో పాటు పలు తీర్మానాలు ఆమోదం పొందాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నూతన నాయకత్వం ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలుపుకోవాలని, హామీల అమలు కాకుంటే ప్రశ్నించేందుకు, వాటి సాధనకు వెనుకడుగు వేసేది లేదన్నారు. జిల్లాలో సిపిఐ బలమైన నిర్మాణాన్ని కలిగిఉందని, సభ్యత్వం కలిగి వారే కాకుండా ర్యాలీలు, సభల్లో 40 నుండి 50వేల మంది పాల్గొంటున్నారని తెలిపారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా ఎర్రజెండా రెపరెపలాడాలని, క్రిందిస్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం మరింత బలంగా మారాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఐక్యంగా పనిచేద్దామని, బలమైన స్థానాల్లో గతంలో మాదిరిగానే సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్కె సలీం, మున్నా లక్ష్మీ కుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, అడుసుమిల్లి సాయిబాబు, మువ్వా వెంకటేశ్వరరావు, కందుల భాస్కర్, బి వీరస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కే ఫహీమ్, అద్దగర్ల తాతాజీతోపాటు కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రిని పాఠశాలగ్రంథాలయానికి పుస్తకాలు వితరణ చేసిన ఉపాధ్యాయులు



**దమ్ముపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాజేష్ (తెలుగు పండిట్) పాఠశాల గ్రంథాలయానికి వెయ్యి రూపాయలు విలువ చేసే విద్యార్థుల జ్ఞాన అభివృద్ధికి తోడ్పాటు అందించే పుస్తకాలను మంగళవారం అందజేశారు. ఈ క్రమంలోనే సత్తుపల్లి మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన బర్మావత్ రవీంద్ర కుమార్ ఆయన తండ్రి బాలు విద్యార్థులకు క్రీడా రంగాన్ని ప్రోత్సహించే దిశలో క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని క్రీడా, జ్ఞాన విజ్ఞాన మేధస్సును పెంపొందించే దిశలో విద్యార్థులకు సహకారం అందించిన ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బందితోపాటు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# గుర్రాయిగూడెం గ్రామాన్ని సందర్శించిన స్వచ్ఛ సర్వేక్షన్ బృందం

**చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని గుర్రాయి గూడెం గ్రామాన్ని జాతీయ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 పథకం అమలు తీరుపై కేంద్ర బృందం మంగళవారం సర్వే నిర్వహించారు.దీనిలో భాగంగా బృందం సభ్యులు గ్రామ పరిసరాలను, పరిశుభ్రతను, క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గ్రామంలోని కొంత మంది ఇండ్లకు నేరుగా వెళ్లి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కు సంబంధించి పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, దేవాలయాలను, సందర్శించి. మరుగుదొడ్ల ఉన్నాయా లేవా ఉంటే వినియోగంలో ఉన్నాయావా లేవా అని పరిశీలించారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు పలు ప్రశ్నలు అడిగారు. మరుగుదొడ్లు వినియోగిస్తున్నారా..పిల్లలు చేతులు పరిశుభ్రతపై మీరు ఇస్తున్న అవగాహన ఏంటి.. తడి, పొడి చెత్తను విద్యార్థులు వేరుగా వేస్తున్నారా లేదా.. ప్రతిరోజు పంచాయతీ ట్రాక్టర్ చెత్తను సేకరిస్తున్నారా లేదా అని అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు.ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల మీకు కలుగుతున్న లాభాలేంటి..? అనే అంశంపై గ్రామస్తులను క్షుణ్ణంగా అడిగి వివరాలు సేకరించారు. గ్రామంలో కలియతిరిగి నీటి నిలువలను, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బృందం ప్రధాన సభ్యులు జయంత్, జిల్లా స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ ఎం రేవతి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఎంపీఓ ఖాన్, పంచాయతీ కార్యదర్శి రేష్మ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# సైబర్ మోసాలపై విద్యార్థుల అవగాహన సదస్సు

### ఎస్ఐ మధు ప్రసాద్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ మోసాల పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్ఐ మధు ప్రసాద్ పాల్గొని సైబర్ నేరాలు అతివేగం గురించి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు సైబర్ మోసాల గురించి వివరించారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఫిషింగ్ మెసేజ్‌లు,ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దు అని, వ్యక్తిగత సమాచారం ఎవరికీ పంచుకోవద్దని, బలమైన పాస్‌వర్డులను ఉపయోగించాలని, ఆన్‌లైన్‌లో డబ్బు లావాదేవీలు చేసే ముందు ధ్రువీకరణ చేసుకోవాలని, సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు . విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పోలీసు వారికి సమాచారం అందివ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యన్ శేషుబాబు, ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం షాపు నిర్వహణకై గ్రామసభలు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని టేకులపల్లి, దాసు తండా పంచాయతీలో మంగళవారం మద్యం షాపుల నిర్వహణకై పీసా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా టేకులపల్లి పంచాయతీలో మద్యం షాపులు నిర్వహణ కోసం పూర్తి కోరంతో చేతులు ఎత్తి తమ అంగీకారన్ని తెలిపిన ఎస్టీ ఓటర్లు అధ్యక్షత వహించిన టేకులపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎన్. అన్నపూర్ణ, పీసీ గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామసభల్లో పీసా అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో గ్రామసభ విజయవంతం అయినట్లు టేకులపల్లి పంచాయతీ కార్యదర్శి, ఉప్పు దీప్తి, దాసుతండా పంచాయతీ కార్యదర్శి ఓర్సు గోపాలకృష్ణ తెలిపారు.

# విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం

### పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు..?

### స్కూల్ ఆవరణలో ఉన్న నర్సరీని వెంటనే తొలగించాలి

### విద్యార్థుల తల్లిదండ్రులు





**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గౌతంపూర్ పంచాయతీ పరిధిలో గౌతమ్ పూర్ పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాటుచేసిన నర్సరీ వలన పాఠశాలలోని విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని పిల్లల తల్లిదండ్రులు పేరొంటున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నర్సరీ నుంచి నత్తలు , విష సర్పాలు, తేళ్లు చాలాసార్లు పాఠశాల ప్రాంగణంలో, తరగతి గదులలో సంచరిస్తున్నాయని, వాటి వల్ల చిన్నపిల్లలకు ప్రమాదం పొంచి ఉందని, బిక్కు బిక్కు మంటూ పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నామని, ఆ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయిందని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకి ఏదైనా ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత మీదేనని విద్యార్థి తల్లిదండ్రులు ఈ సందర్భంగా హెచ్చరించారు. వర్షాకాలం కావడంతో గడ్డి, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని, వాటి ద్వారా దోమలు వ్యాప్తి చెంది పిల్లలకు సీజనల్ వ్యాధులు సంభవించే ప్రమాదం కూడా ఉందన్నారు. ఇదంతా గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన నర్సరీ వల్లనే అని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. గౌతమ్ పూర్ పంచాయతీ అధికారులు పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ నర్సరీ వలన విద్యార్థులకు ఉన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారికి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే సమస్యలను పరిష్కరించి పాఠశాల ప్రాంగణంలో ఉన్నటువంటి నర్సరీని వెంటనే తొలగించాలని, అలాగే పాఠశాల ప్రాంగణాన్ని ఉన్న ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, గడ్డిని ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై చర్యలు తీసుకోవాలి

### సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** లంబాడీ,బంజారా, సుగాలిల పట్ల భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్వంత విధానమా?..లేక కాంగ్రెస్ పార్టీ విధానమా?..కాంగ్రెస్ నాయకత్వం స్పష్టత ఇవ్వాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ డిమాండ్ చేసారు.మంగళవారం పాల్వంచలో మీడియా సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బాణావత్ హుస్సేన్ నాయక్, లాకావత్ స్వరాజ్ నాయక్, మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అందరికీ సమానంగా చూడాల్సిన బాధ్యత కలిగిన వ్యక్తి ఒక మతాల,కులాల మద్యన తగువు పెట్టడం దేశద్రోహం ,చట్ట విరుద్ధం..అతనిని తక్షణమే శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లంబాడీల ఓట్లతో బంజారా రాజకీయ నాయకుల సహాయ సహకారాలతో గెలుపొంది లంబాడీల వ్యతిరేకంగా న్యాయస్థానంతెల్లం వెంకట్రావు రాజకీయ లబ్ది కోసమే లంబాడిలను ఎస్టి జాబితా నుండి తీయాలని సుప్రీం కోర్ట్ లో పిటిషన్ వేశారన్నారు.దమ్మoటే శాసనసభ్యుని రాజీనామా చేసి లంబాడిల వ్యతిరేకంగా గెలుపొందాలని సవాల్ విసిరారు. తెల్లం వెంకటరావు జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, ఇతను లంబాడీల పై వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నాడంటే ఖచ్చితంగా మంత్రి ఆలోచనతో ముందుకు వెళు తున్నాడని బంజారా సమాజం నమ్ముతుందన్నారు. రాష్ట్రంలో అన్నదమ్ములుగా ఉన్న తెగల మీద చిచ్చుపెట్టి, గొడవలు సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం గిరిజన జనాభాలో లంబాడీలు 70% లంబాడీలు ఉన్నారని, కేవలం 30% మాత్రమే తెల్లం వెంకట్రావు సామాజిక వర్గం ఉన్నదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు లక్షల మంది లంబాడీల జనాభా, వారి జనాభా రెండు లక్షలు మాత్రమే వారికి 4 ఎమ్మెల్యేలు, నాలుగు లక్షల మంది ఉన్న లంబాడీ జనాభా కలిగిన వారికి ఏమో జీరో ఎమ్మెల్యేలు, ఈ జిల్లాలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరు ఉంటే నాలుగు వారి సామాజిక వర్గానికి కట్టబెట్టారు, మరి కొత్తగూడెం నియోజకవర్గంలో సింగిల్ కమ్యూనిటీ 80వేలు మంది జనాభా లంబాడీలు ఉంటే అక్కడ కూడా లంబాడికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నారన్నారు.నియోజకవర్గాల్లో లంబాడి వర్గాన్ని రాకుండా అడ్డుపడ్డ ఆ మంత్రికి త్వరలో లంబాడీలు బుద్ధి చెప్తామని హెచ్చరించారు.పాలేరు నియోజకవర్గంలో అత్యధిక లంబాడి జనాభా కలిగిన నియోజవర్గం ఆ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో శ్రీనివాస్ రెడ్డి ని గెలిపిస్తే మంత్రి అయ్యారు, కానీ లంబాడీలు కాంగ్రెస్ పార్టీలో ఎన్నోవేళ్లుగా కష్టపడుతూ పార్టీని అధికారంలో తెచ్చిన కార్యకర్తలను గౌరవించకుండా అవమానపరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో లంబాడీలు ఎవ్వరు కూడా సంతోషంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బంజారా నాయకులకు సముచిత స్థానం కల్పించి గౌరవించకపోతే, సేవాలాల్ సేన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో, ప్రతి తండాలో పర్యటించి లంబాడి సమాజాన్ని చైతన్య పరిచి రాబోయే స్థానిక ఎలక్షన్లో లంబాడీల ఓట్ల ద్వారా సత్తా చూపిస్తామని అన్నారు. ఈ విషయం పై చర్చించడానికి త్వరలో హైదరాబాద్ లో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ, అనుబంధ కమిటీ ల సమావేశం, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివ నాయక్,కృష్ణా నాయక్ పాల్వంచ మండల అధ్యక్షులు జర్పుల పరమేష్ నాయక్, మంగతూ సేవాలాల్, గణేష్ మహారాజ్,బట్టు హుస్సేన్ నాయక్,సురేష్ నాయక్, కుమార్ నాయక్ నాగేష్ నాయక్, రాందాస్ నాయక్, చందు నాయక్,దేవ్ సింగ్ నాయక్, గుగులోత్ చందర్ నాయక్, లచ్చు నాయక్ ,మూడు రత్నం నాయక్ ,కృష్ణ నాయక్, ఆంగోత్ సురేష్ నాయక్, గణేష్ మహారాజ్, బానోత్ కుమార్ నాయక్, భూక్యా ప్రసాద్, గుగులోత్ రాంబాబు నాయక్, భూక్యా సురేష్ నాయక్,తేజవత్ ప్రేమకుమార్, బానోత్ ప్రతాప్ నాయక్, నూనావత్ రాజా,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌కు సేవరత్న వార్డు గ్రహీత ముళ్ళపూడికి ఆహ్వానం..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ కు రావలసిందిగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, ఉత్తమ సేవ రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావుకు ఫోటోగ్రాఫర్స్ సంఘం నాయకులు మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా 2025 క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్స్ సంఘం సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావుతో పాటు మాజీ సర్పంచ్, జిసిసి



అధ్యక్షులు మడకం రాజేష్ ఉన్నారు.

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ అంచన విలువ వ్యయాన్నిపెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి..






### కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### కృతజ్ఞతలు తెలిపిన మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..

### సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌తో సాగులోకి 3,29000 వేల ఎకరాలు.... 3,45000 ఆయ కట్ట బీడు భూములన్ని సస్యశ్యామలం..

### 11 నియోజకవర్గాలలో తీరనున్న రైతుల కష్టాలు..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** జరుగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు 13.58 కోట్ల నుండి 19,325 కోట్ల వరకు అంచనా వ్యాయాన్ని పెంచి న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్గనికి రైతుల సంక్షేమం కోసం నిత్యం తపిస్తూ రైతుల అభివృద్ధి కోసం పాటుపడే రైతు బాంధవుడు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను నిరంతరంగా కొనసాగడానికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు రైతుల తరపు నుండి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సూర్యతో కాసేపు ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు శ్రేయస్సు కోసం కనివిని ఎరుగునటువంటి సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. సీతారామ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రాష్ట్ర క్యాబినెట్ అంచనా వ్యాయాన్ని పెంచడం పట్ల ఆయన హర్షవర్ధనం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంతో మంత్రి తుమ్మల ప్రోత్సాహంతో మూడు జిల్లాలలో త్వరలో గోదావరి జలాలు ఉరకలు వేయున్నాయని తెలిపారు. ప్రధాన పంట కాలువలు అన్ని ఆధునీకరణ... మరమ్మతులు కూడా చేపట్టడంతో ఆ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారనున్నదన్నారు. ఖమ్మం జిల్లా వరప్రదాయనిగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము రైతుల కళ్ళల్లో నిత్యం ఆనందం ఉండేలా మారనున్నదన్నారు. ఈ క్రమంలోనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు అంచనా వ్యాయం లను పెంచాలని కోరిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి వేగంగా ఆమోదించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతాంగ అభ్యున్నతకి వ్యవసాయ రంగంలో కొత్త వరబడికి ప్రయత్నాలు కొనసాగిస్తూ పామాయిల్ సాగులో రైతులను ప్రోత్సహించి పామాయిల్ రైతుల కుటుంబాలలో వెలుగులు నింపిన రైతు బాంధవుడు తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాంతంలో జన్మించడం రైతుల పాలిట అదృష్టంగా మారిందని మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు గర్వంగా తెలిపారు. సామాన్య రైతులను రాజుల జీవించడానికి వ్యవసాయ రంగంలో అన్ని విధాల కృషిచేసిన మహనీయుడు తుమ్మల అని పేర్కొన్నారు.

### ప్రస్తుతం పెంచిన వ్యాయంతో దశ మారనున్న ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలు

సీతారామ కు పెంచిన నూతన వ్యాయం తో ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం, జిల్లాలోని 11 నియోజకవర్గాలలో ఉన్న రైతుల దశ మారనున్నదని 31 మండలాలలో 3,లక్షల 29వేలు ఎకరాల కొత్త ఆయకట్ట, 3,లక్షల 45వేలు ఎకరాల భూములు సాగులోకి రానున్నాయని తెలిపారు. ప్రస్తుతం సీతారామ ప్రాజెక్టు కాలువ 104 కిలోమీటర్ల వరకు పూర్తి చేశారని సీతారామ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అన్ని పంట కాలువలను ఆధునికరణ చేసి మరమ్మతులు చేపట్టనున్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పైరులు కళకళలాడే దిశగా మంత్రి తుమ్మల చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. సత్తుపల్లి ట్రంక్ (టన్నెల్ ), పాలేరు లింకు కాలువలో 20 కిలోమీటర్ల వరకు పూర్తి అయిందని మిగిలిన 120 కిలోమీటర్లు త్వరలోనే పూర్తి చేయనున్నారని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పామాయిల్ పంట సాగుతో పాటు తద్వారా అంతర పంటలను సాగు చేసి క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు అందిస్తున్న చొరవ మరువలేనిదని రైతు సుభిక్షంగా ఉండటానికి ఆయన ప్రత్యేక కృషి రైతుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పైడి పేర్కొన్నారు.

## నానో యూరియా వాడకంతో రైతులకు అధిక లాభాలు




### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** ఘన రూపంలో ఉన్న డీఏపీ, యూరియా అధిక మోతాదులో వినియోగించి నేల, గాలి కాలుష్యం చేయకుండా ద్రవరూపంలో ఉన్న నానోయూరియా, డీఏపీ వినియోగించి అధిక లాభాలు పొందాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబూరావు అన్నారు.మంగళవారం ముత్తాపురం సమీపంలోని రైతుల మొక్కజొన్న చేలల్లో డ్రోన్ సహాయంతో నానో డీఏపీ, యూరియా పిచికారి కార్యక్రమాన్ని చేపట్టి రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల్లో అవగాహన లేకపోవడంతో ఎకరాకు నాలుగు నుంచి ఐదు బస్తాల ఎరువులు విరివిగా వినియోగించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఎక్కువగా యూరియా వాడటం వల్ల భూసారం దెబ్బతింటుందని అన్నారు.ఈ ప్రాంత రైతులు ఎక్కువగా మొక్కజొన్న సాగు చేస్తున్నారని దానికి ప్రత్యామ్నాయంగా పంట చేలల్లో బోరు వేయించుకున్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని, దానిలో అంతర్ పంటగా మునగ సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. దానికి గాను ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతులకు సబ్సిడీని అందజేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పిఏసిఎస్ ను సందర్శించి యూరియా నిల్వలను పరిశీలించారు. రైతులు అధైర్య పడవద్దు అని యూరియా కొరత లేదన్నారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ పిడి సరిత, ఏడిఏ తాతారావు, ఏవో వెంకటరమణ, ఏఈఓ లు లెనిన్, బాలరాజు, వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రభాకర్, తిరుక్కోళ్లూరి వెంకటేశ్వర్లు, మానాల ప్రణీత్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఆర్ఎఫ్ బృందం విద్యార్థులకు అవగాహన సదస్సు

### ప్రదర్శన ద్వారా అనుభవాలను వివరించిన బృందం



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** బూర్గంపాడు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్డీఆర్ ఎఫ్ బృందం ఆధ్వ ర్యంలో కళాశాల,పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గోదావరి వరదల పట్ల మనలను మనం మనల్ని కాపాడుకోవడం అదేవిధంగా సందర్భం బట్టి మరొకరిని కూడా కాపాడడం పై అవగా హన కల్పించారు.అనుకోకుండ పడిపో యిన వ్యక్తికి సిపిఆర్ చేసి బ్రతికించే విధా నం,అగ్ని ప్రమాదం గ్యాస్ లీక్ తదితర అగ్ని ప్రమాదం ద్వారా మనల్ని మనం కాపాడుకోవ డంమరొకరిని కాపాడడం పై అవగాహన కల్పించి ఎన్డిఆర్ఎఫ్ బృందం వారి అనుభవాలను పలు ప్రదర్శనల రూపంలో విద్యార్థులకు చూపారు. దేశంలో జరిగిన ప్రమాదాల పై విద్యార్థులకు వివరించి, పలు ప్రధాన అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్డిఆర్ఎఫ్ అధికారులు వారి సిబ్బందితో పాటు బూర్గం పాడు తహసిల్దార్ కెఆర్కె వి ప్రసాద్,ఎంపిడిఓ జమలారెడ్డి,ఎస్ఐ మేడా ప్రసాద్, ఎం ఈ ఓ ఎదుసింహారాజు ప్రిన్సిపాల్ చిన్న్యా,స్థానిక ఈఓ ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కిరణ్, ఎన్ఎస్ఎస్ పిఓ జి, శ్రీనివాసరావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు నరసిం హారావు, వీర్రాజు, కళాశా ల,పాఠశాల అధ్యాపక బృందం ,పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో సారపాకలోని సుందరయ్య నగరంలో మాస్‌లైన్ ప్రోగ్రాం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని గ్రామంలో ర్యాలీ చేస్తూ సమ స్యలను గుర్తించారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అధి కారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే పరిష్కారం దిశగా అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ బాగా తీవ్రంగా ఉందని, మంచినీళ్లు డ్రైనేజీ కాలవలో లీకై మంచినీళ్లు వాసన కంపు కొడుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఆయన పేర్కొన్నా రు.ఇంది రమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని సుందరయ్య నగరంలో రేకులు వేసుకొని పర్దా లు కట్టు కొని కుటుంబాలు 50 ఉన్నాయన్నారు.అట్లానే ఇంటి నెంబర్లు ఇవ్వాలని, కరెంటు స్తంభాలు లేకపోవడం సర్వీస్ వైర్లు ఇళ్ల పైన పడటం ఇళ్లమీద ఉండటం ప్రమాదంగా మా రే అవకాశం ఉందని ఆయన అన్నారు. కొత్త కార్డులు ఇవ్వాలని,ఆత్మీయ భరోసా రూ 12వేలు రావటం లేదని, గ్యాస్ సబ్సిడీ రావటం లేదని, మహాలక్ష్మి రూ 2500 ఇవ్వట్లేదని, పెన్షన్ రూ 4వేలు ఇవ్వట్లేదని, వికలాంగులకు రూ 6వేలు రావడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు అబిదా, మన్నెంచంద్ర, మాలోతు రాందాస్, బెల్లంకొండ లక్ష్మి, పాయం లలిత, నక్క సరళ, భూలక్ష్మి, అనూష, బత్తుల పద్మ, భవాని, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు..

### ప్రిన్సిపాల్ టి బాలరాజు...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి. బాలరాజు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 26 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ,ఎంపీసీ గ్రూపులో ఖాళీ ఉన్న సీట్ల కోసం ఈనెల 31న కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు దరఖాస్తులు స్వీకరించి సాయంత్రం మెరిట్ ప్రకారం ఎంపిక చేసి ప్రకటిస్తామన్నారు.2025 మార్చిలో జరిగిన ఎస్ఎస్సి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులే అర్హులని గమనించాలి, అడ్మిషన్లకు విచ్చేసే విద్యార్థులు తగిన పత్రాలతో పాటు మూడు సెట్లు జిరాక్సు, రెండు పాస్ ఫోటోస్ తీసుకురావాలని తెలియజేశారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కుర్నవల్లి సొసైటీ చైర్మన్ పై చర్య లేవి?

**- అసలును వదిలి కొసరు పై చర్యలా?,- కర్షకుని కష్టం కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటున్న రైతన్నలు**

తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-




కొండని తవ్వి ఎలుకను పట్టిన చందంగా కుర్నవల్లి లోని ప్రాథమిక సహకార సంఘం లో జరిగిన అవినీతి,అక్రమాలపై అధికారులు తీరు ఉందని రైతన్నలు వాపోతున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘంకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అక్రమాలు జరిగాయని, భూమి లేని రైతులకు రుణాలు మంజూరు విషయంలో అవినీతికి పాల్పడ్డారని, రైతుల సౌకర్యార్థం రైస్ మిల్లు నిర్మాణంలో భారీ స్థాయిలో అవినీతి ,అక్రమాలు జరిగాయని పత్రికల్లో వార్తలు రావటం, కొంతమంది డైరెక్టర్లతో కలిసి రైతుల ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన అధికారులు సొసైటీ చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నాడని, సీఈఓ తో కలిసి తీర్మానాలు సొంతంగానే చేసుకున్నాడని, సుమారు కోటి ఆరు లక్షల పైగా రికవరీ చేయాలని సంబంధిత శాఖ జిల్లా అధికారుల నుంచి రిపోర్ట్ వచ్చిన విషయం విధితమే.. ఈ రిపోర్టుపై సొసైటీ కార్యవర్గం స్థానిక సీఈఓ ను సస్పెండ్ చేసింది కానీ రైతన్నల కష్టాన్ని కాజేసిన సొసైటీ చైర్మన్ పై చర్యలు తీసుకోకపోవడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. సొసైటీలో షేర్రాప్ట్ ద్వారా రైతులసొమ్మును ఏకపక్ష నిర్ణయంతో కొల్లగొట్టిన నాసిరకంగా ధాన్యం మిల్లును నిర్మించి నేలపాలు చేసిన చైర్మన్ పై,జిల్లా మంత్రులు,కలెక్టర్ స్పందించి కర్షకుని కష్టాన్ని కాజేసిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా,రైతుల సొమ్మును రికవరీ చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

## అనుమానాస్పదస్థితిలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



అనుమానస్పద స్థితిలో ఓ విద్యార్థిని మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగింది. తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. కూసుమంచి మండలం బోడియ తండా కు చెందిన భూక్య వెంకన్న కుమార్తె ప్రతిమ (14) ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల గొల్లగూడెం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. సోమవారం సాయంత్రం పాఠశాలలో ఎఫ్ ఏ (1) సోషల్ ఎగ్జామ్ రాస్తూ కళ్ళు తిరిగి కింద పడిపోయింది. గమనించిన ఉపాధ్యాయులు వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సహాయం నిమిత్తం తరలించారు. మార్గ మధ్యలో ప్రతిమ మరోసారి కళ్ళు తిరిగి సొమ్మసిల్లిపోయిందని తెలిసింది. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ విద్యార్థిని ప్రతిమ మృతి చెందింది. తల్లిదండ్రులు బంధువులు విద్యార్థి సంఘాలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు విద్యార్థిని మృతిపై ఆందోళన చేస్తున్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి విచారణ.... గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ప్రతిమ మృతి వార్త తెలుసుకున్న ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి ఆశ్రమ పాఠశాల చేరుకున్నారు. విద్యార్థిని మృతికి గల కారణాలను నేరుగా తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిమ గత రెండు రోజుల నుంచి తలనొప్పి తో బాధపడుతున్నట్లు విద్యార్థులు డీడీ విజయలక్ష్మి కి తెలిపారు. పూర్తి విచారణ చేసి విద్యార్థినికి న్యాయం చేస్తామని, నివేదికను ఐటీడీఏ పిఓ కు అందజేస్తామని ఆమె దిశ కు తెలిపారు.

## చిలుకూరులో మెడికల్ క్యాంపు

**-సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం**

మధిర, సూర్య మేజర్ న్యూస్ :



వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దెందుకూరు పీహెచ్ సీ వైద్యులు డా పృథ్వి రాజ్ నాయక్ అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బానోత్ కళావతిభాయ్ ఆదేశానుసారం మంగళవారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమంతో పాటు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలుషిత నీరు, కలుషిత ఆహారం, అపరిశుభ్ర వాతావరణం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయన్నారు. పందులు, ఈగలు, దోమలు విషజ్వరాల వ్యాప్తికి ప్రధాన వాహకాలుగా ఉంటాయని, వాటికి దూరంగా ఉండాలన్నారు.చిరు వ్యాధులకు చికిత్స చేసి తగిన మందులు ఇచ్చారు . డైలీ ఫీవర్ సర్వే చేస్తూ ఎప్పటికీ అప్పుడు నివేదిక లు జిల్లా ఎపడామీకు సెల్ రిపోర్ట్ పంపుతున్నట్లు ఆయన తెలిపారు.పారా మెడికల్ బృందం టీములు గా ఏర్పడి ప్రజలను సీజన్ లు వ్యాదులు సోకకుండా పలు జాగ్రత్తలు పాటించండి అని అవగాహనా పరుస్తూ చైతన్య పరుస్తూన్నారని జ్వరం లక్షనాలు వున్నా వారికి వెంటనే రక్త పరీక్షలు చేసి తగిన మందులు అందజేస్తూన్నట్లు వివరించారు.ఈ కార్యక్రమం లో సీ హెచ్ ఓ వి వెంకటేశ్వర్లు,ఆరోగ్య సిబ్బంది సుబ్బలక్ష్మి, సరోజినీ దేవి, లంకా కొండయ్య, మరియు ఏఎన్ఎంలు అంగన్వాడీ లు ఐకేపీ మరియు మెప్మా జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

**-గురుకుల పాఠశాలను సందర్శించిన తహసిల్దార్**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....







బాలికలు అన్ని రంగాల్లో రాణించి విజయం సాధించాలని తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి అన్నారు. జ్యోతి రావు పూలె బాలికల గురుకుల పాఠశాల పెనుబల్లి మండల తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి మంగళవారం తనిఖీ చేపట్టారు. ఉన్నత అధికారుల ఆదేశాలతో పెనుబల్లి మండలం లంకపల్లి లోని గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి పరిశీలించారు. తరగతి గదులను, వంటశాలను పరిశీలించి పలు సూచనలను చేశారు. విద్యార్థులతో అయన మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల రికార్డులను పరిశీలించారు. కళాశాల విద్యా బోధన, పర్యవేక్షణను అధ్యాపకులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు పాటించి సీజన్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా యామిని బాధ్యతలు..

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా యామిని మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ హోదాలో సేవలందిస్తున్న కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ భూపాల్ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. యామిని గతంలో వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రిజిస్ట్రార్‌గా సేవలందించారు. ప్రస్తుతం ఇన్‌చార్జి హోదాలో ఆమె వరంగల్ నుంచి ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీపై రావడం జరిగింది. నూతన సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన యామినికి కార్యాలయ ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు

## పులి గుండాలకు బస్సు సౌకర్యం

**- ఉట్టిపడుతున్న పులిగుండాల సోయగాలు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



ఎకో టూరిజంగా అభివృద్ధి చెందుతున్న కనిగిరి కొండల పులిగుండాలబస్సు సౌకర్యం కల్పించింది టూరిజం శాఖ. పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టుని సందర్శనార్థం వియ్యం బంజర బస్టాండ్ నుండి ఉదయం 9 గంటలకు కల్లూరు బస్టాండ్ నుండి 11 గంటలకు పర్యాటకులకు బస్సు సౌకర్యం కల్పించారు. ప్రకృతి సోయగాలు, ఆహ్లాదమైన వాతావరణం, పక్షుల కిలకిల రావాలు పచ్చని తివాచీ పరిచినట్లు పచ్చని చెట్లతో తెలంగాణ రాష్ట్రంలో సుందరమైన ప్రదేశంగా పులిగుండాల ప్రాజెక్టుని ఏకో టూరిజంగా అభివృద్ధిపరిచి పర్యాటకులను పర్యాటక శాఖ కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా పర్యాటక శాఖ, అటవీ శాఖ సంయుక్తంగా పర్యాటకులకు అనేక సౌకర్యాలు, సదుపాయాలను కల్పించింది. పులిగుండాల సుదర్శనం కోసం పులిగుండాలలోని పక్షులు జంతువులు పచ్చని చెట్లు ఆకర్షణీయమైన చిత్రవర్ణాలతో బస్సుని రూపొందించి పులిగుండాల ప్రాజెక్టు సందర్శనం కోసం ఏర్పాటు చేశారు. పర్యాటక ప్రేమికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పర్యాటక శాఖ అటవీ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## స్వచ్ఛత శుభ్రతలో అశ్వరావుపేట వ్యవసాయ విద్యార్థులు

వైరా టౌన్(సూర్య న్యూస్):-



వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్వచ్ఛత పట్ల తమ బాధ్యతను నిర్వ ర్తించి సమాజంలో పరిశుభ్రతను పెంపొందించడానికి దోహదపడ్డారు. మంగళవారం మండల పరి ధిలోని వల్లాపురం గ్రామపంచా యతీ కార్యదర్శి ఉబ్బన లక్ష్మణరావు, సిబ్బందితో కలిసి అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో రహదారులు వెంబడి చెత్త పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసి స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పరిశుభ్రత పాటించకపోతే కలిగే నష్టాలను గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినులు సాధన,హారిక, గేయ మాధురి,స్వాతి,అనూష, రోహిత,గ్రామస్తుల తుమ్మల సత్యనారాయణ, వేమూరి పుల్లారావు,తుమ్మల రాణా ప్రతాప్,బాబురావు, నల్లమోతు శ్రీనివాసరావు, వలరాజు,నల్లమోతు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వైద్య సేవలు ఎలా అందుతున్నాయి...!

**-జ్వరపీడుతులకు సరిపడ మందులు అందుతున్నాయా...**
**-ఆయూష్ డైరెక్టర్,ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిశీలకులు శ్రీకాంత్ బాబు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను రాష్ట్ర ఆయూష్ డైరెక్టర్... ఖమ్మం ఉమ్మడి జిల్లా సీజనల్ వ్యాధుల పరిశీలకులు డాక్టర్.శ్రీకాంత్ బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోగుల వద్దకు వెళ్లి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ లో జరుగుతున్న వివిధ పరీక్షల ను పరిశీలించారు.రోజుకు ఎంత మంది కి పరీక్షలు జరుపుతారు...ఎంత మంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం వైద్యులతో



రివ్వూ సమావేశం ను నిర్వహించారు. జ్వర బాధితులు ఏ ప్రాంతం నుంచి ఎక్కువగా వస్తున్నారు..అక్కడి సమస్యలు ఏంటీ.. తీసుకోవాల్సిన -జాగ్రత్తలు గురించి చర్చించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎలా



ఉన్నాయి... వాటి నివారణ కు వెద్యులు తీసుకుంటును చర్యలు గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జ్వర బాధితులను గుర్తించి తక్షణమే వైద్య సేవలు అందించాలని సూచించారు.తొలిసారి ఇంటింటా సర్వేసెస్ బాధ్యతలను గుర్తించాలని ఆదేశించారు.విధులు పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ప్రమీల,మండల వైద్యాధికారులు డాక్టర్ మంగళ,డాక్టర్.కే.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య నిరుపేద విద్యార్థికి ఆర్థికసహాయం

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన కొణతాలపలి వెంకటబ్బారావు కోటేశ్వరి దంపతుల వెంకట దినేష్ అనుపమ దంపతుల కుమారుడు రేయాన్స్ జన్మదిన సందర్భంగా ఆర్యవైశ్య నిరుపేద విద్యార్థికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వర్తక సంఘ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్య పిల్లలను ఆదుకోవడం ఆర్యవైశ్యుల పుట్టినరోజు వేడుకల్లో మన సంఘ నాయకులు చేయూతనందించాలని తెలిపారు దాతలు వెంకట సుబ్బారావు5000కొప్పురావూరి రఘువీర్ 1500-కొదుమూరి గురునాథం 1500వజినేపల్లి ప్రవీణ్ 2000 10,000 20,000 అందించారు రాయల నారాయణరావు, విజయ లక్ష్మి దంపతులకుమారుడు డాక్టర్స్ మెడికల్ అకాడమీ ఫౌండర్ రాయల్ సతీష్ బాబు జన్మదినం జన్మదినశుభాకాంక్షలుతెలిపినారు. రాయల సతీష్ బాబు మాట్లాడుతూతనవంతుసహాయంగా మెరిట్ ఉన్నా లేకున్నా మన ఆర్యవైశ్య బైపీసీ విద్యార్థులకు హాస్టల్ ఫీజ్ తో సహా ఉచితంగా డాక్టర్స్ అకాడమీ నందు ఇవ్వడానికి ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు పేద ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయ రాయల సతీష్ బాబు వైరా పట్టణఆర్యవైశ్యప్రముఖులుఅభినందించినారు ఈ కార్యక్రమంలో వైరా వర్తక సంఘం అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం



రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి హరిహర సుతఅయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరివెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు గమిట్టపల్లి సత్యంబాబు, గజ్జల కృష్ణమూర్తి, నూకల ప్రసాదరావు, కొదుమూరి రవి, కాటేపల్లి రావకృష్ణ, నాగుబండి రామారావు, నాళ్ల గంగాధర్, వనమా మల్లికార్జు నరావు, రంగా సింహాద్రి,దారాజగన్మోహన్రావు,కొల్లా వెంకట రాంబాబు, యండ్రపూడి శివశంకర్, కొప్పురావూరి శబరినాథ్, కొప్పురావూరి రఘువీర్, వజినేపల్లి రవి, మిట్టపల్లి విజయ్ కుమార్, కటకం శివకృష్ణ, సముద్రాల మురళీకృష్ణ, కొణతాలపల్లి వెంకట సుజిత్, నగేష్,జల్లా అవినాష్, బోనాల సాయినిఖిల్,గజ్జలభాస్కర్, అనుమోలు రాజేష్, గ్రంధి విశ్వేశ్వరరావు కాజా కృష్ణమూర్తిరాయల అన్నపూర్ణ,నూకల అన్నపూర్ణ, రాయలవిజయలక్ష్మి,రాయల లలిత,గజ్జల మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దండి సురేష్ ఎన్నిక బీసీలకు గర్వనీయం

**- మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**



సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్ ను ఎన్నిక చేయడం బీసీలకు గర్వనీయమని మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురంలో గల ఆయన నివాసంలో మున్నూరు సంఘం ఆధ్వర్యంలో కలిశారు . ఈ సందర్భంగా బొకేలు అందజేసి సెలవులతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనాడు పట్టణ కార్యదర్శిగా మున్నూరు కాపులైన కీర్తి శేషులు మేకల సంగయ్య , బొమ్మిశెట్టి నారాయణ, ఇప్పుడు దండి సురేష్ ని ఎంపిక చేసిన సిపిఐ జిల్లా నాయకత్వంకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మద్దులపల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కలిసి శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర, జిల్లా నాయకులుపసుపులేటి దేవేందర్, నగర అధ్యక్షులు మదూరి పూర్ణచంద్రరావు, జి. శ్రీదేవి, 55 డివిజన్ అధ్యక్షులు కాసిన్ని శ్రీనివాసరావు, బీరెడ్డి రమేష్ , మేకల రవికుమార్, మద్దులపల్లి మున్నూరు కాపు సభ్యులు శీలం వెంకటేశ్వర్లు, సతీష్ , శ్రీకాంత్ ,జయమ్మ , చెరుకూరి మురళి, రంగా నాగేశ్వరరావు, రంగా రమేష్, దండి ఉపేందర్, దండి శేఖర్ పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహంలో రాత్రి నిద్ర చేసిన షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం ఎస్సీ బాలుర బి వసతి గృహం కాంప్లెక్స్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి వసతి గృహంలోనే రాత్రి నిద్ర చేశారు.వసతి గృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను డీడీ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యత, పారిశుధ్యం, తాగునీరు వంటి అంశాలపై ఆయన ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. డీడీ సత్యనారాయణ మాట్లాడతా ఎస్సీ వెల్ఫేర్ కమిషనర్ క్షితిజ ఆదేశాలతో వసతి గృహాల్లో ఉన్నతాధికారులు బస చేయాలని, విద్యార్థులతో మాట్లాడాలని ఆదేశించారన్నారు. దీనిలో భాగంగా వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మాట్లాడడం జరిగింది అన్నారు. ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆగస్టు నెల మొదటి వారంలో సత్తుపల్లి ఏ ఎస్ డబ్ల్యూ పరిధిలో, రెండవ వారం లో మధిర ఏ.ఎస్.డబ్ల్యూ పరిధిలోనీ వసతి గృహాల్లో రాత్రి బస చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు,టి.స్టాలిన్ సిబ్బంది పాల్గొన్నారు

## అడవి మల్లెల గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**-10 ఎంపీసీ, 2 బైపిసి సీట్ల ఆహ్వానం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



పెనుబల్లి మండలం అడవిమల్లెల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల లో 2025 -26 మొదటి ఇంటర్ మీడియట్ ఎంపీసీ, బై పీసీ ఇంగ్లిష్ విభాగంలో మిగిలిన సీట్ల ప్రవేశనికి స్పాట్ అడ్మిషన్స్ జరగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. విజయకుమారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అడ్మిషన్లకు 31/07/2025 ఆఖరు తేదీ అని ఆమె తెలియజేసారు. ఎంపీసీ విభాగంలో 10 సీట్లు గాను ఎస్సి 4, బీసీ 3, ఓసి 2, మైనారటి 1....బైపీసీ విభాగంలో 2 సీట్లు కు గాను మైనారటి 1, ఓసి1 ఖాళీగా వున్నట్లు ఆమె తెలుపారు. అభ్యర్థులు ఎస్ ఎస్ సి /సిబిఎస్సి /సిఎస్సి పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. స్పాట్ అడ్మిషన్లకు చేయు అభ్యర్థులు మీసేవ ద్వారా పొందిన కుల, ఆదాయ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లతో పాటు ఐదు పాస్పోర్ట్ సైజు ఫోటోలను తీసుకురావాలని ఒరిజినల్ సర్టిఫికెట్ లేనిచో దరఖాస్తు తీసుకొనబడవని ప్రిన్సిపల్ విజయ్ కుమారి తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ నేత తోటకూరి శివయ్య

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**



కామేపల్లి మండలం జాస్తిపల్లిగ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర నాయకుడు తోటకూరి శివయ్య కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నట రాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇల్లందు ఎం ఎల్ ఏ కోరం కనకయ్య, మాజీ ఎమ్ మ్మెల్సీ పొట్లనాగేశ్వరరావు సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో కామేపల్లి సొసైటీ వైస్ ఛైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతేమహమ్మద్, ఏపూరి మహేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ
-వనమహోత్సవం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి...., -మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి రఘునాథపాలెం మండలంలో అనువైన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భావితరాలకు పచ్చదనం ఇచ్చే మొక్కలు పెంచే వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రఘునాథపాలెం మండలం జింకల తండా గుట్ట వద్ద వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుకోసం మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. గుర్తించిన స్థలంను ఎర్రమట్టితో చదునుచేసి మంత్రులతో విఐపి మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం క్రింద బ్లాక్ ప్లాంటేషన్ కొరకు జిల్లాలో గుర్తించిన స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలో అందుబాటులో ఎన్ని ఎత్తైన మొక్కలు ఉన్నాయి, బయట నుంచి ఎన్ని తెప్పించుకోవాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్ర జలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని అన్నారు.



నాటిన మొక్కలకు రెగ్యులర్ గా నీళ్ల అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఎంపీడివో, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఖమ్మంలో కాషాయం జోష్..!

-రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం
-వంద కార్లతో భారీ కాన్వాయ్
-కూసుమంచి శివాలయంలో పూజలు
-ఖమ్మం వీధుల్లో బైక్ ర్యాలీ సందడి
-అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి
-మేధావులతో సమకాలీన అంశాలపై చర్చ
-భారీగా తరలివచ్చిన కార్యకర్తలు
-పార్టీ కార్యాలయ ప్రారంభంతో కొత్త శకం




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ పునాది మరింత బలపడేలా ఈ పర్యటన సాగింది. సంప్రదాయ పూజలతో ప్రారంభమై, మేధోమథనం తో ముగిసిన ఈ పర్యటనలో పార్టీ భావితరాల కార్యకలాపాలకు దిశానిర్దేశం లభించింది. నాయకునిగూడెం వద్దే వందలాది కార్యకర్తలు కార్లపై చేరుకుని భారీ కాన్వాయ్ ద్వారా స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, ఇతర నేతలు రాష్ట్ర అధ్యక్షునికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు .రామచ ంద్రరావు మొదట కూసుమంచిలోని శివాలయాన్ని దర్శించి గణపతి పూజలతో పర్యటనకు శుభారంభం చేశారు. స్థానికులు సాంప్రదాయ ంబద్ధంగా పూలతో స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం నగరంలో వేలాది మంది కార్యకర్తల బైక్ ర్యాలీతో దత్త తిరిగారు. వైరా రోడ్డు మీదుగా జడ్పీ సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అక్కడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించారు. ఇది సమా జంలో న్యాయం, సమానత్వం పట్ల పార్టీ కట్టుబాటును చూపించింది. ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా నేతల కాన్వాయ్ సప్తపది ఫంక్షన్ హాల్‌కి చేరగా, అక్కడ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలకు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ. .. బీజేపీ మాత్రమే ప్రజల పక్షాన నిలబడి వ్యవస్థను మారుస్తుంది. ఖమ్మంలో పార్టీ బలపడటం నా ప్రధాన లక్ష్యం," అని చెప్పారు. పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు తమ ప్రాంతీయ సమస్యలు వివరించి, పార్టీ బలోపేతానికి సూచనలు చేశారు. మేధో మంతనంలో మౌలిక అవసరాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఈ అనంతరం ఖమ్మం బైపాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కొత్త బీజేపీ జిల్లా కార్యాలయాన్ని రామచంద్రరావు ప్రారంభిం చారు. ఈ కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారనుంది. ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. తర్వాత సూర్యతేజ ఫంక్షన్ హాల్‌లో మేధావులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా పరిస్థితులు, సామాజిక సమస్యలు, రాజకీయ వ్యూహాలు వంటి అంశాలపై వారి అభిప్రాయాలను విన్నారు. ఖమ్మం పర్యటన ముగిసిన అనంతరం రామచంద్రరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బయలుదేరారు. ఈ పర్యటన బీజేపీకి స్థానికంగా మళ్లీ ఉత్సాహం నింపింది. పూజలతో ప్రారంభమై, బహిరంగ కార్యక్రమాలు, మేధోచర్చలతో ముగిసిన ఈ పర్యటన కార్యకర్తల్లో నూతన ధైర్యాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో బి.జే.పి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు బి.జే.పి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





## దూదేకుల సంఘ సమావేశం ఖమ్మం నగర అధ్యక్షునిగా అన్వర్ పాషా నియామకం

పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం స్థానిక సంఘ కార్యాలయంలో మంగళవారం నాడు జరిగిన తెలంగాణ రాష్ట్ర నూర్బాష దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ పాల్గొని ప్రసంగించారు జిల్లా అధ్యక్షులు షేక్ సలీం అధ్యక్షత వహించారు, ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ లతీఫ్ ఆధ్వర్యంలో జిల్లాలో సంఘం బలోపేతం కోసం నియోజకవర్గ కమిటీలు వేయాలని రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్ పేర్కొన్నారు అనంతరం ఖమ్మం నగర అధ్యక్షులుగా ఖమ్మం నగరం గట్టయ్య సెంటర్ కు చెందిన షేక్ అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ ను నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ సుభాని బాబు, జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉద్దండు, వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సైదులు పల్లిపాడు, నగర నాయకులు షేక్ బాదుల్లా, జిల్లా నాయకులు షేక్ మస్తాన్వలి కోటపాడు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేయాలి

మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
దేవాలయం అభివృద్ధి కి పాలకవర్గం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి సూచించారు. మండల కేంద్రం లోని శ్రీ భీమేశ్వ రస్వామి దేవాలయం పాలకవర్గం ప్రమాణా స్వీకారం కార్య్ర కమం ను నిర్వహించారు. చైర్మన్ ఐతనబోయిన శ్రీనివాసరావు, సభ్యులుగా సురేందర్, శ్రీను,నాగయ్య, యామిని,రామకృష్ణ, వెంకటేశ్వర్లు లు ప్రమాణా స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. .ఆలయ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు,రాయపూడి నవీన్,జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, గూడవల్లి రాంబ్రహ్మం. చిదుములు జాన్రెడి, శంకర్, వాకా శ్రీనాథ్,కెలాసపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు ఆలోచన విధానం, జ్ఞానాన్ని పెంపొందిస్తాయి

**-పి ఉషారాణి..**

**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)-**



గ్రంథాలయాలు ఆలోచన విధానం, జ్ఞానం పెంపొందించేందుకు ద్రోహదా పడతాయని జాతీయ నయీ తలీమ్ అధ్యక్షులు పి ఉషారాణి అన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని మండల విద్యా వనర ుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తో కలిసి ఆమె ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో సుమారు రూ 38 వేలు విలువగల పుస్తకాలను అందుబాటులో ఉంచామని విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత భవిష్యత్తుకు మార్గాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం మండల విద్యా వనరుల శాఖ అధికారి మాట్లాడుతూ ప్రవాస భారతీయ వాసవి సంఘం, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటం ఎంతో అభినంద నీయమని, ప్రతి విద్యార్థి పుస్తకాల విలువ తెలుసుకోవాలని, చినిగిన చొక్కా నైనా తొడుక్కోండి కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోవాలని జాతిపిత మహాత్మ గాంధీజి మాటను ప్రతి ఒక్కరు ఆచరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ భారతీయ వాసవి సంఘం సభ్యులు సుధాకర్, ప్రధానోపా ధ్యాయులు శంకర్ మహదేవన్, ఆంగోత్ వెంకటేశ్వరావు, పాఠశాల ఉపా ధ్యాయులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# బిరెల్లి లక్ష్మి పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకులు నివాళి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



జూలూరుపాడు గ్రామానికి చెందిన బీరెల్లి లక్ష్మీ అనారోగ్యంతొ మరణి ంచారు. ఆమె పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లంకి పుల్లయ్య, చిన్న నాగేశ్వరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నర్వినేని పుల్లారావు, తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, కొండెం జోగారావు, కొమ్మిన్ని నాగేశ్వరరావు, రేగళ్ల నరసింహారావు తదితరులు ఉన్నారు.

# నర్సరీ గోతిలో పడి పసిప్రాణం బలి

**-ఆలస్యంగా బయటకు వచ్చిన విషయం**

**-అశ్వారావుపేట మండలం నారావారిగూడెం లో ఘటన**

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**

అశ్వారావుపేట మండలం నారవారిగూడెం గ్రామంలో నర్సరీలో ఉన్న ఒక గొయ్య పసిప్రణాన్ని బలికొంది. పాప మరణించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా వివరాల్లోకి వెళ్తే నారవారిగూడెం గ్రామానికి చెందిన గుల్లా పోతురాజు, వెంకట నర్సమ్మ గిరిజన దంపతులకు కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. కుమార్తె జస్విత(5)శనివారం సాయంత్రం తోటీ పిల్లలతో కలిసి గ్రామ సమీపంలోని నర్సరీలో ఆడుకోవడానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలు జారీ నర్సరీ గోతిలో పడింది. తోటి పిల్లలు కేకలు వెయ్యటంతో మేకల కాపరి గుర్తించి పాపను నీటిగుంట నుండి బయటకు లాగాడు. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ కాగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుడు పాప మరణించింది అని నిర్ధారించారు.

**-ఎస్సై వివరణ**

నర్సరీ యజమాని పాప మరణించడానికి కారణమని పాప తండ్రి గుల్ల పోతురాజు ఫిర్యాదు చేసారు. విచారణ చేపట్టి ప్రమాదవశాత్తు నీటిగ ుంటలో పడి మరణించిందని కేసు నమోదు చేశామని ఎస్సై వివరి ంచారు. గ్రామపెద్దల జోక్యం చిన్నారి జశ్విత శనివారమే మరణించి





నప్పటికీ ఘటనను బయటికి రాకుండా కొంతమంది గ్రామస్తులు నర్సరీ యాజమాన్యంతో మంతనాలు జరుగుతున్నప్పటికీ అందుకే ఆయన నిరాకరించటంతో కేసు నమోదు అయినట్లు తెలియజేశారు.

# మిషన్ భగీరథ పైప్ పగిలిపోవడంతో వృధాగా పొతున్న నీరు

**-ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన కరువు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

మండల ప్రధాన రహదారి నుంచి రావిచెట్టు బజార్ వీధి కి వెళ్లే ప్రాంతంలో మిషన్ భగీరథ పైపు లీక్ కావడంతో నీరు వృధాగా పోతుంది. దీంతో ప్రధాన రహదారిపై భారీగా నీరు ప్రవహిస్తోంది. బస్సు రాక కొరకు వేచి ఉన్న ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. మిషన్ భగీరథ పైపు పగిలిపోయి గత కొన్ని రోజులుగా నీరు వృధాగా పోతుందన్న విషయాన్ని సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు తెలిపినా స్పందన కరువైందని గ్రామస్తులు తెలుపుతున్నారు. మిషన్ భగీరథ పైపు పగిలిపోవడంతొ తమ వీధిలోని ఇళ్ళకు నీరు సరిగా రావడం లేదని, దీంతో తాము తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నామని పోస్ట్ ఆఫీస్ వీధిలోని నివాసులు తెలుపుతున్నారు. సంబందిత శాఖ అధికారులు స్పందించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# లిఫ్ట్ మరమ్మత్తులు వెంటనే చేయించాలి

**-సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు**

**మధిర సూర్య మేజర్ న్యూస్**



మండలం పరిధిలోని తొర్లపాడు గ్రామంలో కట్టలేరు పై ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఉపయోగంలోకి తీసుకురావాలని, దానివల్ల సుమారుగా 400 ఎకరాల భూమి రెండు పంటలకు పండే అవకాశం ఉంటుందని తొర్లపాడు చెక్ డాం పరిశీలించిన సిపిఎం డివిజన అధ్యక్షులు మడుపల్లి గోపాల్ రావు అన్నారు. మంగళవారం స్థానిక రైతుల విజ్ఞప్తి మేరకు సిపిఎం పార్టీ బృందం లిఫ్ట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి కమ్యూనిస్టు ఉద్యమ నేత నల్లమల గిరి ప్రసాద్ సహకారంతో తొర్లపాడు రెవెన్యూ పరిధిలో కట్టలేరుపై లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తర్వాత కాలంలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైలిఫ్ట్ మోటర్లు, విద్యుత్ లైన్లు, విద్యుత్ ట్రాన్స్ఫారాలు లిఫ్ట్ పైపులు లిఫ్ట్ కాలువలుఅన్ని నిరుపయోగంగా మారాఎన్నారు. లిఫ్ట్ కొరకు కట్టలేరుపై చెక్ డాం నిర్మించిన ప్రభుత్వం నీటిని తోడి రైతులు కందించేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చడం రిపేర్లు చేయించడంలో మాత్రం ఆసక్తి



చూపలేదన్నారు. ఈ చెక్ డ్యామ్ అందుబాటులోకి రావడం వల్ల తొండలగోపారం తో పాటు చిలుకూరు లో కొంత భాగానికి మేలు జరుగుతుందన్నారు. కోట్ల రూపాయలతో నిర్మించిన చెక్ డాం నిరుపయోగంగా మారిందని చెక్ డాం పూడికతో నిండిపోయిందన్న ఆయన అధికారులు వెంటనే స్పందించి ఈ చెక్ డాం సందర్శించి వెంటనే రిపేర్లు చేయించి రైతులకు రెండు పంటలు పండించుకునేందుకు నీళ్లు అందించాలని స్థానిక రైతులు పక్షాన సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య ఎర్రుపాలెం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ గ్రామ నాయకులు మద్దాల ఏబు గ్రామ రైతులు సూర్య ప్రకాష్ రెడ్డి, వీరరెడ్డి, కాశిబోయిన శ్రీనివాసరావు, మధవరావు, గోపి శీరం రమేష్, అక్షయ్, గంజినబోయిన శివ, తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఖమ్మం జిల్లా: శెట్

**ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



మున్నూరు కాపులకు ప్రథమ పీఠం వేస్తూ జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేయడం చాలా గర్వంగా వున్నదని మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు అన్నారు.. అనాడు పట్టణ కార్యదర్శిగా పెద్దలు కీర్తి శేషులు మేకల సంగయ్య బొమ్మిశెట్టి నారాయణ ను నేడు జిల్లా కార్యదర్శిగా కామ్రేడ్ దండి సురేష్ ని ఎంపిక చేసిన సిపిఐ జిల్లా నాయకత్వంకు ధన్యవాదాలు తెలియచేస్తూ నూతన జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ దండి సురేష్ మరియు కార్యవర్గ సభ్యులుగా తిరిగి ఎన్నికైన కామ్రేడ్ మేకల శ్రీనివాస్ కు అభినందనలు తెలియచేస్తూ చిరు సత్కారం చేసిన మున్నూరు కాపు రాష్ట్ర మరియు జిల్లా నాయకులు కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్, నగర అధ్యక్షులు మదూరి పూర్ణచంద్రరావు, సిపిఎమ్ నుండి జి శ్రీదేవి, 55 డివిజన్ అధ్యక్షులు కాసిన్ని శ్రీనివాసరావు, బీరెడ్డి రమేష్ మరియు మేకల రవికుమార్ పార్టీలకతీతంగా అందరు పాల్గొనటం జరిగింది.. రానున్న కాలంలో తమ ఎంచుకున్న మార్గంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా లౌకిక ప్రజాస్వామ్య శక్తులను కలుపుకొని పోరాటాలు నడపాలని కోరారు.

# నాయకత్వం ద్వారా సేవ సేవ ద్వారా నాయకత్వం

### -కాపామురళీకృష్ణ




**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వైరాలో మిట్టపల్లి గార్డెన్ నందు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లీడ్ ఫోర్స్ జిల్లా మానిటర్ యూత్ లీడ్ ఫోర్స్ మాజీ గవర్నర్ పి ఎం జె ఎఫ్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేసి మాట్లాడుతూ ఈ నెల నుండి 2025-26 లయన్స్ నూతన సంవత్సరం ప్రారంభమైందని ఈ సంవత్సరం ప్రతి సభ్యుడు తమ లక్ష్యాలను ఎలా సాధించాలో ఆలోచించే సమయం ఇదని ప్రతి సభ్యుడు తమ లక్ష్యాలను వాటిని ఎలా సాధించాలో ఆలోచించాలని ప్రతి ఒక్కరు నాయకత్వం కోసం సేవ చేయండి సేవ కోసం నాయకత్వం వహించండి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఎందుకంటే నాయకత్వం మరియు సేవ పరస్పరంగా సహజంగా కలిసి నడుస్తాయని ఒకటి మరొక దానిని ప్రేరేపిస్తాయని అన్నారు మనమందరం సేవా నాయకులం గా ప్రవర్తిస్తే అది గొప్ప ఉద్దేశంతో కూడుకున్న చర్యగా ఉంటుందని ఇప్పటికే ప్రపంచంలోనే అతి పెద్ద సేవ సంస్థగా నిలిచిన లయన్స్ క్లబ్ సేవలు ముందున్న నాయకులుగా నిలుస్తాయని ఇది ప్రారంభం మాత్రమే కానీ ఇంకా చాలా మందిని మరింత ప్రభావం చూపాలి మన సమాజాన్ని ఇంకా మెరుగుపరచాలని అన్నారు మనందరం కలిసి పని చేస్తూ దీని గొప్ప నాయకత్వం మానవతా సేవ అభివృద్ధి మరియు విజయం సాధిస్తామని అన్నారు ఇప్పటికే వైరాలోని రెండు క్లబ్బులు కూడా ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చాయని మునుముందు కూడా సేవలో ముందుండాలని ఆయన పేర్కొన్నారు నూతన క్లబ్బుల ప్రమాణ స్వీకారం ఇన్స్టాలేషన్ ఆఫీసర్ అమృతవల్లి కోటేశ్వరరావు వైరా అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులుగా జాల పుల్లారావు మరియు నూతన కార్యవర్గాన్ని ప్రమాణస్వీకారం చేయించారు ఇండక్షన్ ఆఫీసర్గా యానాల మోహన్ రెడ్డి నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నూతన కార్యవర్గం మరింత ఉత్సాహంతో ఎన్నో సేవా కార్యక్రమాలు అందించి జిల్లాను ముందంజలో ఉంచాలని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం పాస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ పుట్టినరోజు వేడుకలను జిల్లా 320 గవర్నర్ మదన్మోహన్ రేపాల ఆదేశాల మేరకు అత్యంత ఘనంగా క్లబ్బులు కేక్ కటింగ్ చేసి సభ్యుల మధ్య శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నిరుపేద నలుగురు మహిళలకు కుట్టుమిషన్లను అతిధులచే అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ చిలుకూరి రామకృష్ణ వైస్ డిస్టిక్ గవర్నర్ టు సతీష్ కుమార్ కోడె జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు బెల్లంకొండ ఆంజనేయులు ఇనస్టాలేషన్ ప్రోగ్రాం చైర్పర్సన్ ఉండ్రు శ్యాంబాబు కో చైర్పర్సన్ కొమ్మినేని ఆంజనేయ శివప్రసాద్ రీజన్ చైర్పర్సన్ పెనుగొండ ఉపేందర్రావు క్లబ్బు మహిళా



కోఆర్డినేటర్ మాదినేని సునీత జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు చింత నిప్పు వెంకటయ్య ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్స్ తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు చైల్డ్ వుడ్ క్యాన్సర్ కోఆర్డినేటర్ కొరకుప్పల శ్రీధర్ గౌడ్ లయన్స్ క్లబ్బు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ గద్దె నీరజ వైస్ ప్రెసిడెంట్ రంగా సత్యనారాయణ జాల మహాలక్ష్మి ఏపూరి రాజారావు పి ఆర్ ఓ పులి కృష్ణ అర్జున్ రావు ఘూట్ సభ్యులు కొల్లా రాంబాబు కన్యదారి హనుమాయమ్మ షేక్ లాల్ అహ్మద్ మచ్చ రామారావు జాల మహాలక్ష్మి ఎలమద్ది శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ సభ్యులు మిట్టపల్లి సత్యంబాబు నేని భారతి డాక్టర్ శ్రీధర్ గౌడ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ పెంటేల భాస్కరరావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి రమణ మిట్టపల్లి శ్రీనివాసరావు మాదినేని దుర్గాప్రసాద్ పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ రంగా రమేష్ సంగిశెట్టి వెంకటేశ్వర్లు కట్ల సురేష్ ఉండ్రు వరలక్ష్మి కొమ్మినేని భారతి నూకల అన్నపూర్ణ రాయపూడి రజిని రంగ వాసవి చింతోజు సీత ఏడు నూతల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 31న వైరా గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

ఈనెల 31న స్థానిక మండల కేంద్రమైన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సమత తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ 10, బైపీసీ 10 గ్రూపుల లో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు .విద్యార్థులు ఈనెల 31న ఒరిజినల్ సర్టిఫికెట్లతో 8 గంటలకు కళాశాలలో కౌన్సిలింగ్ కు హాజరుకావాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే నిరుపేద విద్యార్థులకు చేయూత



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 29 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణానికి చెందిన రామాల ఆనంద కుమారి స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు వారు చేపట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమం ను వివిధ పత్రికలలో మాద్యమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి మంగళవారం కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని తనవంతు సహాయం గా 30 లాంగ్ నోట్స్ లను వితరణ చేశారు ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి త్వరగకా రామారావు కి అభినందనలు తెలిపారు మా సేవా కార్యక్రమం లను తెలుసుకొని సహాయం చేసిన ఆనంద కుమారి కి ప్రత్యేకంగా స్ఫూర్తీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఆరోగ్య భద్రత పై అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బానోతు కళావతి భాయి





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు ఆరోగ్య భద్రతపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డా. బానోతు కళావతి భాయి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రతిరోజు రోగులకు అందుతున్న సేవలను స్థానిక మండల వైద్యాధికారి డా. స్రవంతిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, డెస్పెన్సరీ లను తనిఖీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ ప్రజలే అవకాశం ఉన్నందున మందుల కొరత లేకుండా చూడాలని సూచించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న గ్రామసభకు హాజరై ఈ కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని, ప్రజల ఆరోగ్య భద్రత కోసం మండల వైద్య అధికారులు, సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పలు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైడేలో భాగంగా ఖమ్మం బస్టాండ్ ప్రాంతంలోని ఎన్ఎస్సి నారాయణపురం మైనర్ కాలవను పరిశీలించి కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను, ప్లాస్టిక్ కవర్లను బాటిల్స్ ను క్షేత్రస్థాయి సిబ్బంది తొలగించాలని సూచించారు. దోమల నివారణకు కాలువలో ఆయిల్ బాల్స్ ను వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి





వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.పరిసరాలను పరిశుభ్రంగా పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చుని పేర్కొన్నారు. వర్షం నీరు నిల్వ ఉన్నచోట ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. వైద్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. వేముల స్రవంతి, పీఎసిఎస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, మాజీ ఎంపీటీసీ గుగులోతు రమేష్, సిపిఐ మండల సమితి కార్యదర్శి యంగల ఆనందరావు, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, వైద్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే తీరనున్న సొంతింటి కల ......

**-ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో నందిని భట్టి విక్రమార్క...**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క శంకుస్థాపన చేయడం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని దానిలో భాగంగానే పేదవాడి ఇంటికల సహకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రతి పేదవాడికి అందేలా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేకూర్చటమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు దొబ్బల సౌజన్య, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ కొప్పూరి పూర్ణయ్య కన్నెబోయిన గోపి, బందెల నాగార్జున ఓర్స్ వీరభద్రం వంగూరి రమేష్ శ్రీనివాస్ రెడ్డి,తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి ,ఎంపీడీవో చంచుశ్రీనివాసరావు ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘు, హౌసింగ్ ఏఈ సుప్రియ,గ్రామ కార్యదర్శి బి చిరంజీవి, చిపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు




**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. వేముల స్రవంతి ఆధ్వర్యంలో మండలంలోని పెద్దబీం ^వల్లి, మోటమర్రి గ్రామాల్లో మంగళ వారం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫీవర్ సర్వే ఆధారంగా జ్వర పీడితుల తీవ్రతను బట్టి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రజలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే పీహెచ్సీకి రావాలని తగిన పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని మండల ప్రాథమిక వైద్యాధికారిణి డా. వేముల స్రవంతి తెలిపారు. నేడు ముష్టికుంట్ల, చిన్నబీరవల్లి గ్రామాల్లో కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శోభారాణి, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు సాయి లక్ష్మీ, సింధు, ఏఎన్ఎంలు జయమ్మ, లలిత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో లాలమ్మ మృతి

**-నివాళులు అర్పించిన కురుమసంఘం నాయకులు**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



కొణిజర్ల గ్రామానికి చెందిన కురుమ సంఘం మండల నాయకులు బందారు.రాధకృష్ణ మాతృమూర్తి బందారు లాలమ్మ(85) అనారోగ్యంతో మంగళవారం తెల్లవార జామున మృతి చెందింది.అమే మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం కురుమ,గొర్రెల కాపర్ల సహకార సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గూదె భద్రయ్య,కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మధు గ్రామానికి చేరుకొని ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మృతురాలికి ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.సంఘం నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చారు.మృతురాలి మనవడు బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి ఓదాలో వున్నారు.ప్రస్తుతం జిల్లా కోర్టులో అడ్వకేట్ గా పనిచేస్తు న్నారు.కురుమ సంఘం విధ్యాకమిటి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తు న్నారు.లాలమ్మ మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొని ఓదార్చారు.అమే ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పలువురు నివాళు లు అర్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు అచ్చన శ్రీను, సంఘం మండలాధ్యక్షులు బందారు రాంబాబు,నరసింహారావు, తుప్పతి శ్రీను,చింతల ఆదిరెడ్డి,కృష్ణ,సవల్ల సత్యం,బిజెపి పార్టీ మండలాధ్యాక్షులు తుప్పతి నరేష్,లింగయ్య తదితరులు నివాళులు అర్పించారు.

# షైన్ హై స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీ



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక షైన్ హై స్కూల్ లో ఆరు నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ పోటీ పరీక్షకు విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేన్ హై స్కూల్ కరస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా మాట్లాడుతూ పోటీ పరీక్షల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని, వారి ఆలోచన ధోరణిలో మారుతుందని, నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ఇటువంటి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న టాటా బిల్డింగ్ ఇండియా సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షేక్ లాల్ మియా, ప్రిన్సిపాల్ ఏ. శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పుచ్చకాయల నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కులం పై కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితం

**నేలకొండపల్లి సూర్య**

**మేజర్ న్యూస్**






కమ్మ కులం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు పేర్కొన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ...ఒక సామాజిక వర్గం పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.కేటీఆర్ విద్వేష వ్యాఖ్యలు సరికాదని అన్నారు.కమ్మ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు.కమ్మ వారి జోలికి వస్తే ఖమ్మం ఖాళీ అవుతుందన్న విషయం గ్రహించాలని అన్నారు. కమ్మ కులం సత్తా చూపుతామని హెచ్చరించారు.బీఆర్ఎస్ లో ఉంటే కమ్మ నాయకులు ఇప్పటికైనా గ్రహించాలని సూచించారు.కేసీఆర్ ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు వద్ద మంత్రిగా పని చేయాలేదా అని ప్రశ్నించారు.కేటీఆర్ తీరు మార్చుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కడియాలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు బాసట

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 29 :**




స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన దామాల వర ప్రసాద రావు ఎస్ ఏ బయాలజీ యర్రబో యినపల్లి రాజకుమారి (అంగన్వాడీ కార్యకర్త) స్ఫూర్తి ఫౌండేషన్ వారు నిరుపేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులకు అందించమని 50 నోట్ పుస్తకాలు 50 పెన్నులు ను మంగళవారం ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందించడం జరిగింది ఒక ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి పలక బలపం పుస్తకం విక్రయించడానికి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బంది స్వయంగా చూసి సహృదయంతో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఒక మంచి కార్యక్రమానికి సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన డి వీ ప్రసాద్ రాజకుమారి దంపతుల దాతృత్వానికి వారి కుటుంబ సభ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ ప్రతినిధి వరకా రామారావు వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈ నెల31 తేదిన సాంఘిక గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్.. కందాల లిల్లి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి29) సింగరేణి మండల కేంద్రంలోని శ్రీ కవిత ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ఇల్లందు లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 31 తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లీ తెలిపారు. ఎంపీసీలో 8, బైపిసి లో 23 సీట్లు ఖాళీగా ఉన్నాయని వాటికి స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో శారదలుచుకున్న వారు 31 తేదీన ఉదయం 9 గంటల వరకు కళాశాలకు చేరుకొని అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.

# రైతులకు కొండంత అండగా చింతకాని సొసైటీ

**-అన్నదాతల సేవలో చింతకాని సొసైటీ**
**-రుణాలు పంటల కొనుగోళ్లలో రైతులకు చేయూత**
**-ఉత్తమ సొసైటీగా గుర్తింపు**
**-71 సంవత్సరాలుగా రైతు సేవ**
**- పిఏ సిఏస్ లో 10,900 మంది సభ్యులు**




**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
రైతు సేవే లక్ష్యంగా రైతు రుణాలు పంటల కొనుగోలను సకాలంలో సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రంలోనే ఉత్తమ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్రగతి పదంలో కొనసాగుతున్నది. చింతకాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సొసైటీలో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతు సంక్షేమమే లక్ష్యంగా నడుస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తున్నది. 71 సంవత్సరాలుగా సొసైటీ ద్వారా రైతులకు ఆర్థిక సహకారం, పంటల కొనుగోలు, విత్తన సరఫరా సకాలంలో ఎరువులు అందిస్తూ రైతుకు పూర్తి సహాయ సహకారాలతో అందిస్తున్న చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండల రైతాంగ ప్రశంసలను పొందుతున్నది. రైతులకు ఆన్లైన్ సర్వీసుల కోసం కామన్ సర్వీస్ నెంబర్ ఏర్పాటు చేయడంతో సేవలు విస్తృతమయ్యాయి. పదివేల 01-04- 1954లో ఏర్పడిన చింతకాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నేటికీ 10,900 మంది సభ్యులతో సమర్థవంతంగా పనిచేస్తున్నది. చింతకాని పి ఎ సి ఎస్ పరిధిలో రామకృష్ణాపురం, గాంధీనగర్, బొప్పారం, పందిళ్ళపల్లి, మత్కేపల్లి, జగన్నాధపురం, బస్వాపురం, కోడుమూరు, రాఘవాపురం, లచ్చగూడెం, నేరెడ , కోమట్ల గూడెం, ప్రొద్దుటూరు, నాకిలిగొండ, చింతకాని, నరసింహపురం, రాఘవాపురం, వందనం గ్రామాలు ఉన్నాయి. 18 గ్రామాల రైతులకు రుణ సౌకర్యం కల్పిస్తూ పండించిన పంట లను కొనుగోలు చేస్తూ పంటలకు నాణ్యమైన ఎరువులు అందిస్తూ రైతు సేవ చింతకాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మండల రైతాంగ మన్ననలను పొందుతూ నిత్యం అన్నదాతలకు అండగా నిలుస్తున్నది.

**విక్రయ కేంద్రాల ఏర్పాటు**

రైతులకు మరింత చేరువయ్యేందుకు పందిళ్ళపల్లి, నాగేలిగొండ గ్రామాల్లో రైతు విక్రయ కేంద్రాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. రైతులకు ఎరువుల పంపిణీ, పంటలను కొనుగోలు చేసేందుకు విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రానున్న ఏడాది పందిళ్ళపల్లి, నాగిలిగొండలో విక్రయ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఆయా గ్రామాల రైతులకు ఎరువులు, ధాన్యం అమ్ముకోవడానికి సులభతరం కానున్నది. విక్రయ కేంద్రాల ద్వారా అన్నదాతలకు చేరువయ్యేందుకు చింతకాని సొసైటీ సమర్థవంతంగా పనిచేస్తున్నది. సొసైటీకి అండగా రైతాంగం, రైతాంగానికి అన్ని విధాల ఆదుకుంటూ పనిచేస్తున్న సొసైటీకి రైతాంగం సైతం వెన్నుదనుల నిలుస్తున్నారు. బస్సాపురం గ్రామంలో రైతాంగం కృషి ఫలితంగా ఎకరం భూమిలో ఏసీ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. అలాగే నాగిలిగొండ గ్రామ రైతులు స్వచ్ఛందంగా 40 లక్షలు విలువచేసే 20 కుంటల భూమిని సొసైటీకి ఉచితంగా అందజేయడం రైతుల ఉదార గుణానికి నిదర్శనం. మరోపక్క జగన్నాధపురం లో ఎకరం భూమిని సొసైటీ కార్యకలాపాలకు కేటాయించడంలో రైతుల కృషి ఎంతగానో ఉన్నది. సొసైటీ రైతు సంక్షేమానికి పనిచేస్తుంటే సొసైటీకి సభ్యులుగా ఉన్న వివిధ గ్రామాల రైతులు సొసైటీకి అండగా నిలవడం శుభపరిణామం.

**అన్నదాతలకు సేవ చేయడం అదృష్టం .....**

అన్నదాతలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొండపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందజేయడం, పంటలను కొనుగోలు చేయడం, ఎరువులు అందించడం సొసైటీ లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. సొసైటీ వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేస్తూ విత్తనాలు, ఎరువులు సకాలంలో ఇస్తున్నందుకు ఆత్మసంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. సొసైటీ అధ్యక్షుడిగా రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని అందుకు రైతులు చూపిస్తున్న ప్రేమ సంతోషాన్నిస్తుందని, జీవితాంతం రైతు సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్నాను వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొసైటీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందజేయడం వల్లే సొసైటీ సమర్థవంతంగా పనిచేస్తున్నది అన్నారు.


సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి

**రైతులకు లబ్ధి చేయడమే లక్ష్యంగా....**

సొసైటీ సభ్యుల సహకారంతో చింతకాని సొసైటీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని అందుకు సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి సహకారం ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నదన్నారు. సొసైటీ లాభాల బాటతో నడుస్తుందని, అందుకు సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. సొసైటీ చైర్మన్ తో పాటు సభ్యులు అందిస్తున్న సహాయ సహకారాలు రైతులకు మేలు చేసేలా ఉన్నాయని తెలియజేశారు.


సొసైటీ సీఈఓ నారగాని శ్రీనివాసరావు

# దండి సురేష్ ఎన్నిక బీసీలకు గర్వనీయం

## - మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**
సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్ ను ఎన్నిక చేయడం బీసీలకు గర్వనీయమని మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురంలో గల ఆయన నివాసంలో మున్నూరు సంఘం ఆధ్వర్యంలో కలిశారు . ఈ సందర్భంగా బొకేలు అందజేసి సెలవులతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనాడు పట్టణ కార్యదర్శిగా మున్నూరు కాపులైన కీర్తి శేషులు మేకల సంగయ్య , బొమ్మిశెట్టి నారాయణ, ఇప్పుడు దండి సురేష్ ని ఎంపిక చేసిన సిపిఐ జిల్లా నాయకత్వంకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మద్దులపల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కలిసి శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర, జిల్లా నాయకులుపసుపులేటి దేవేందర్, నగర అధ్యక్షులు మదూరి పూర్ణచంద్రరావు, జి. శ్రీదేవి, 55 డివిజన్ అధ్యక్షులు కాసిన్ని శ్రీనివాసరావు, బీరెడ్డి రమేష్ , మేకల రవికుమార్, మద్దులపల్లి మున్నూరు కాపు సభ్యులు శీలం వెంకటేశ్వర్లు, సతీష్ , శ్రీకాంత్ ,జయమ్మ , చెరుకూరి మురళి, రంగా నాగేశ్వరరావు, రంగా రమేష్, దండి ఉపేందర్, దండి శేఖర్ పాల్గొన్నారు.

# డోలమైట్ మైన్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా శివాజీ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 29)సింగరేణి మండలంలోని మాదారం విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ డోలమైట్ మైన్ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాదారం యూనియన్ కార్యాలయం నందు మంగళవారం రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా కొల్లి శివాజీ, గౌరవ అధ్యక్షులుగా కొల్లి వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం శివలాల్, వైస్ ప్రెసిడెంట్ గా కె వి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బీ.ఈరు,అదనపు కార్యదర్శిగా బి చందు,కోశాధికారిగా సిహెచ్ గోపాల్ రావు,ఉప కోశాధికారిగా అబ్దుల్ అజీజ్, బీ.రాందాస్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బీ.మోహన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులైన శివాజీ,ఈరు లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు యూనియన్ తరపున నిరంతర పోరాటం కొనసాగిస్తామన్నారు .డోలమైట్ మైన్యందు ఖాళీ అయిన ఉద్యోగాలు యాజమాన్యం తక్షణమే భర్తీ చేయాలని కోరారు.ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధి పనులకు యాజమాన్యం నిధులు మంజూరు చేయాలన్నారు.

# దేవాలయం అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేయాలి

## -మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
దేవాలయం అభివృద్ధి కి పాలకవర్గం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి సూచించారు.మండల కేంద్రం లోని శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయం పాలకవర్గం ప్రమాణా స్వీకారం కార్యక్రమం ను నిర్వహించారు.చైర్మన్ ఐతనబోయిన శ్రీనివాసరావు, సభ్యులు గా సురేందర్,శ్రీను,నాగయ్య, యామిని,రామకృష్ణ, వెంకటేశ్వర్లు లు ప్రమాణాస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆలయ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ,శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు,రాయపూడి నవీన్, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, గూడవల్లి రాంబ్రహ్మం. చిదుములు జ్రానెడి, శంకర్, వాకా శ్రీనాధ్,కెలాసపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలి.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-డ్యూటీ సమయంలో విధులకు సకాలంలో హాజరు కావాలి**

**-ఆగస్టు 1 నుంచి ఆస్పత్రిలో పని చేసే ప్రతి సిబ్బందికి బయోమెట్రిక్ విధానం అమలు**

**-జిల్లాలో మరో డెంగ్యూ కేసు మరణం సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి,-ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి**

**-కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం (సూర్య బ్యూరో):

వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి మంగళవారం వైద్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత నెల రోజులలో క్షేత్ర స్థాయి తనిఖీల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న సిబ్బంది సేవల వినియోగం మరింత ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గమనించామని అన్నారు. ఆగస్టు 1 నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ లో నమోదు కావాలని, 3 రోజులలో సిబ్బంది రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్యూటీ సమయంలో గైర్హాజరు కావడం ఎట్టి పరిస్థితుల్లో సహించమని అన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో హాజరు కావాలని అన్నారు. వైద్య శాఖలో డిప్యూటేషన్ ఆసుపత్రి అవసరాల కోసం మాత్రమే ఉండాలని, వైద్యులు, సిబ్బంది సౌలభ్యం కోసం డిప్యూటేషన్ చేయడానికి వీలు లేదని, ప్రస్తుతం ఉన్న డిప్యూటేషన్ కేసులను కూడా రివ్యూ చేయాలని కలెక్టర్ డి.ఎం.హెచ్.ఓకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వైద్య అధికారులుగా ఆసుపత్రి పరిపాలన బాధ్యత కూడా పకడ్బందీగా పర్యవేక్షించా లని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.ఎం పని తీరు, ఫీవర్ సర్వే, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ వంటి పలు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించి రికార్డులను హెచ్.ఎం.ఐ.ఎస్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ అధికారులు వారి పరిధిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి కాకుండా చూడాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో అవసరమైన మేర వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. ప్రతి పీ.హెచ్.సి పరిధి లో లక్ష్యాలు నిర్దేశించుకొని నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించే అవసరం లేదని, మనం ఎన్ని డెంగ్యూ కేసులు గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తే అంత బాగా పని చేసినట్లుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. ఔట్ పేషెంట్ వచ్చే ప్రతి ఫీవర్ కేసు రోగికు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన కేసులలో చికిత్స అందించడంతో పాటు పరిసర ప్రాంతాల పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని అన్నారు. డెంగ్యూ కేసులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, రక్త కణాలు ఎలాఉంటున్నాయో పరిశీలిం చాలని అన్నారు. మన విధులలో చూపెట్టె చిన్న నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం సభ్యులను కోల్పో యే ప్రమాదం ఉంటుందని, అధికారులు సిబ్బంది అంతా అప్రమత్తతో విధులు నిర్వహించాలని అన్నా రు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో పి.హెచ్.సి. పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం వస్తుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. వద్ద అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు 20 శాతం బఫర్ స్టాక్ తో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పి.హెచ్.సి. లలో మరమ్మత్తు గురైన సి.బి.పి, ఇతర యంత్రాలను వారం రోజులలో బాగు చేయాలని కలెక్టర్ బయో మెడికల్ ఇంజనీర్ ను ఆదేశించారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యపెంచేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఒక పి.హెచ్.సి పరిధిలో అత్యధికంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగితే మరో చోట అధికంగా ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవాలు పెరుగుతున్నాయని, దీనికి గల కారణాలను కలెక్టర్ పి.హెచ్.సి. వారిగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఉంటే ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలోకి






వెళ్లరని , ఆ నమ్మకం కలిగేలా మన పని తీరు ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ నుంచి ప్రసవం వరకు గర్భిణీ మహిళలను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ లక్ష్యాలను 100 శాతం తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వైద్య అధికారి ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పై శ్రద్ధ పెట్టాలని, ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో జీరో ప్రసవాలు జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసవాలు చేసేందుకు అవసరమైన అన్ని పరికరాలను, సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం తరుపున సహాకారం అందిస్తామని అన్నారు. అధికంగా ప్రసవాలు జరిగే 5 పి.హెచ్.సి. లను ఎంపిక చేసి వాటిని 24 గంటల పి.హెచ్.సి. గా మార్చేందుకు ప్రపోజల్స్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రపంచంలో డయాబెటిస్ క్యాపిటల్ భారత దేశం ఉందని అన్నారు. ఎన్.సి.డి. సర్వే ను అధికారులు సీరియస్ గా పరిగణించాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే లో ముందుగానే మధుమేహం, బీపీ లను గుర్తిస్తేఅవసరమైన చికిత్స అందిస్తే క్రిటికల్ కేసులు తగ్గిపోతాయని అన్నారు. ప్రస్తుతం సబ్ సెంటర్ లో ప్రాథమికంగా టీబీ నిర్ధారణ పరీక్షలు జరగాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన వల్నరబుల్ జనాభాకు వ్యాధి లక్షణాలు ఉంటే ఫైనల్ నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. టిబి ముక్త్ భారత్ లక్ష్యం దిశగా పని చేయాలని అన్నారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఆస్పత్రి వద్ద అందుబాటులో ఉన్న వ్యాధి నిర్ధారణ పరీక్షా కిట్లు, ఇంకా అవసరమైన కిట్ల వివరాలతో ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లకు డిప్యూటేషన్ రద్దుచేసి ఒరిజినల్ పోస్టింగ్ ప్రదేశాలు పని చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జెడ్పీ డిప్యూటీ సి ఈ ఓ నాగపద్మజ, ఆసుపత్రి సూపరింటెండెంట్ లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ..ఆకస్మిక తనిఖీలు

**-ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ**

**-మహమ్మదాపురం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల,సుబ్లేడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ..**

**-ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో వసతులు,పిల్లల ఆరోగ్యం పై పరిశీలన.**

**-ఆశా వర్కర్లు,పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి.**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండ లంలోని మహమ్మదాపురం గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశా లలో వసతులు మరియు పిల్లల ఆరోగ్యం పై పరిశీలన చేశారు .విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల నుండి ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు. పాఠశాలలో డ్రైనేజీ సమస్య కొరకు ఇంకుడు గుంత మంజూరు చేయాలని యం.పి.డి.ఓ. కు ఆదేశించారు. అనంతరం సుబ్లేడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అటెండెన్స్, సమయపాలన, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం చేయాలన్నారు. ముఖ్యంగా చంద్రు తండాలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో హెల్త్ క్యాంపులు నిర్వహించి డి %-% వాటరింగ్ చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, ఫార్మసీ లను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలో, ఆశా వర్కర్ల వద్ద డెంగ్యూ ర్యాపిడ్ టెస్ట్ కిట్స్ అందుబాటులో ఉండాలని సూచించారు. ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, యువతను టీం గా ఏర్పాటుచేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. అనారోగ్యబారిన పడితే సి.హెచ్.సి , జిల్లా ఆస్పత్రులకు తరలించాలని ఆమె అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు రోజువారీగా మురుగు కాలువలలో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీధులలో దోమల నివారణకు థీమొఫాస్ స్ప్రే చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి టి.రాంబాబు, జిల్లా వైద్యాధికారి వి.సుబ్బారావు, యం.పి.డి.ఓ. యస్.కె.సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, పి.హెచ్.సి. డాక్టర్ వసుంధర, పంచాయతీ కార్యదర్శులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**:- ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యులు జీజుల రాకేష్**



వైరా టౌన్(సూర్య న్యూస్):-

ప్రస్తుత వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆయుర్వేద పరంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిధిలోని గొల్లపూడి ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యులు జీజుల రాకేష్ అన్నారు. మంగళవారం నేటి దినపత్రిక సూర్యప్రతినిధితో మాట్లాడుతూ సాధారణంగా వాతావరణం మారినప్పుడు వైరస్ లు అభివృద్ధి చెంది అనేక రకాల వ్యాధులు వస్తాయని ముఖ్యంగా జలుబు,దగ్గు,డెంగ్యూ, మలేరియా,కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలు వివిధ రకమైన వ్యాధులు సంభవిస్తాయని డాక్టర్ తెలియజేశారు. వ్యాధులు ప్రబలకుండా ఉదయం లేవగానే చిటికెడు సొంటి పొడి ఒక గ్లాసులో వేసి ఆ గ్లాసులో నీళ్లు బాగా వేడి చేసి అందులో కొంచెం తేనె కలుపుకొని తాగితే గొంతు గరగర,తలనొప్పి,జలుబు వంటి వాటి నుంచి ఉపశమనం పొందవచ్చుని, దీంతో పాటుగా రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు పాలలో చిటికెడు పసుపు వేసి వేడి చేసి పసుపు పాలు తాగినట్లయితే చాలావరకు సీజనల్ వ్యాధులు రాకుండా నివారించవచ్చని డాక్టర్ రాకేష్ తెలియజేశారు. సూచనలు చేయడంతో పాటు అన్ని రకాల వ్యాధులకు గొల్లపూడి ప్రభుత్వ ఆయుర్వేదిక్ కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

**ఆయుర్వేద మందులు వాటి ప్రయోజనాలు**

ఆయుర్వేద మందులు ఉపయోగించడం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, దీర్ఘకాలికంగా మందులు వాడుకోవచ్చుని, కీళ్ల వాపులు, కిడ్నీలో రాళ్లు, రక్త మొలలు వంటి వాటికి కూడా పనిచేస్తాయని అన్నారు .అంతేకాకుండా తమ కేంద్రంలో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 7:30 వరకు యోగా అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి శిక్షణ కూడా అందిస్తున్నామని, గొల్లపూడి పరిసర ప్రాంత ప్రజలందరూ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కేంద్రాన్ని సందర్శించి మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని తెలిపారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్ర బృందం పర్యటన



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** మండలంలోని గొల్లపల్లి ప ం చా య ి తీ లో మంగళవారం (ఎస్ఎస్ఐ) స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 సర్వే అమలు తీరును కేంద్ర బృందం సభ్యులు రవిచంద్ర పరిశీలించారు.గోల్లపల్లి పంచాయతీలో ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి, వసతులను పరిశీలించారు.గోల్లపల్లి పంచాయతీలో ప్రతి ఇంట్లో ఇంకుడుగుంత, మరుగుదొడ్లు, ముత్రాశాలల వినియోగంపై అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలోని అంగన్వాడీ, మొక్క పెంపకం, తడి, పొడి చెత్త సేకరణ తీసుకుంటున్నా చర్యలనుపై తెలుసుకొని సర్వే వారిగా మొబైల్ యాప్లో వివరాలను పొందుపర్చారు. గ్రామల్లో అభివృద్ధిపై పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి, ఎంపీవో గాంధీ, పంచాయతీ కార్యదర్శులు చిట్టెమ్మ, శ్వేత, పవిత్ర, ఆరోగ్య ఉపకేంద్ర సిబ్బంది. హరిక, కమల, సూజాత పాల్గొన్నారు.

## నెల రోజులుగా పని లేని భూ నిర్వాసితులు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో సివిక్ మెయింటెనెన్స్ టెండర్ జూన్ 1న అయిపోయిందని ,సింగరేణి అధికారుల జాప్యం వల్ల భూనిర్వాసితులైన కార్మికులకు నెల రోజుల నుండి ఉపాధి లేకుండ పోయిందని, మేనేజర్‌కు ఐఎన్‌టియుసి, పిట్ సెక్రెటరీ బాలాజీ షేక్, యాకూబ్ షావలి, రాష్ట్ర అధ్యక్షులు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రంఅందజేసారు. కాంట్రాక్టు కార్మికుల ఎడల అధికారులు నిర్లక్ష్యం విడాలని ,వెంటనే కార్మికులకు, పాత టెండర్ మ్యాన్ పవర్ తగ్గించకుండా, పిలవాలని మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు. మేనేజర్ మాట్లాడుతూ, డీజీఎం సివిల్ రవికుమార్ తో మాట్లాడానని, టెండర్ వచ్చేందుకు కృషి చేస్తామన్నారని తెలిపారు.కార్మికులు ఐక్యంగా ఉండి, టెండర్ సాధించుకునే విధంగా పోరాడాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్, వెంకటేష్ ,అవినాష్ ,వెంకట నర్సు ,మంగ్యా ,జి బాలు ,గణేష్ ,శివ ,సాయికుమార్, నరేష్ ,చొప్పరి శీను ,చిన్న శీను తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర ఆపరేషన్ కొరకు రూ 80,వేలు ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే జారె..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మందలపల్లి గ్రామానికి చెందిన పాలడుగుల శిరోమణి అనారోగ్యానికి గురి అవగా అత్యవసర శాస్త్ర చికిత్స కొరకు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ రూ 80 వేలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించి ఎల్ఓసి చెక్కును బాధిత మహిళ కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో ఉచిత వైద్యం అందేలా చర్యలు చేపట్టారు. అనంతరం అదే ట్రీట్మెంట్ పొందుతున్న చంద్రుగొండ మండల కేంద్రానికి చెందిన కౌసల్యను తిప్పనపల్లి గ్రామానికి చెందిన అలివేలును ఆయన పరామర్శించి ప్రస్తుత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే జారే అందించిన సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## దుప్పలపూడి సురేష్ బాబు మిత్ర బృందంచే రోడ్డు మరమ్మత్తులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ తహసీల్దార్ కార్యలయం రోడ్డు అధ్వనా పరిస్థితిలో ఉండటంతో పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా దొప్పలపుడి సురేష్ బాబు మిత్రబృందం ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మత్తులు చేసారు.

## ప్రభుత్వ వైద్యం పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

**పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ**

**గుండాల ప్రభుత్వ ఆసుపత్రిను 30 పడకలకు పెంచాలి**

**పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పూనెం మంగయ్య**




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** దేశ పౌరులందరికీ ఉచితంగా వైద్యం అందిస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు నేడు పేద ,మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందించడంలో విఫలమవుతున్నారని పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ అన్నారు. అనేక ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా, సరిపడా మందులు సరఫరా చేయకుండా అసౌకర్యాలకు నిలయంగా ప్రభుత్వ ఆసుపత్రులను మార్చుతున్నారన్నారు. పి.వో. డబ్ల్యూ.పివైఎల్, పిడిఎస్యు ప్రతినిధి బృందం మంగళవారం గుండాల ప్రభుత్వ ఆసుపత్రినీ సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పూనెం మంగయ్య లు మాట్లాడుతూ గుండాల ప్రభుత్వ ఆసుపత్రిను 30 పడకలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. గుండాల ఆసుపత్రిలో కరెంట్ సౌకర్యం సరిగా లేదని, వాటర్ ట్యాంక్ లీకేజీ కావడంతో నీటి కొరత ఉందని, హాస్పటల్ బిల్డింగ్ కు కిటికీలు, తలుపులు దెబ్బతిని అసౌకర్యంగా ఉందని వారన్నారు. ఈ పిహెచ్సికు 60 గ్రామాల నుండి రోగులు వైద్యం చేయించుకోవడానికి వస్తుంటారని వారికి ఆసుపత్రి సరిపోవటం లేదని దీనిని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని అన్నారు. అలాగే గుండాల హాస్పిటల్ లో ప్రతినెల 15 నుంచి 20 ప్రసవాలు జరుగుతున్న గైనకాలజిస్ట్ మహిళా డాక్టర్ లేకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై జిల్లా వైద్యాధికారిని కలిసి వినతి పత్రం అందజేస్తామని అన్నారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాలను పర్యవేక్షించాలని , సీజనల్ గా వచ్చే వ్యాధులను నివారించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు వై సావిత్రి, జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోతు నరేందర్, పి వై ఎల్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, గుండాల మండల అధ్యక్షులు వూకె శ్రావణ్, పి ఓ డబ్ల్యు– పి వై ఎల్ మండల నాయకులు ఈసం విజయ, వి అరుణ, ఈసం ప్రభాకర్ ,కుంజా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువను బాగు చేయరా?





**వెంగళరావు ప్రాజెక్ట్ పంట కాలువను బాగు చేయండి**

**పంటకాలువ తెగిన ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు**

**పంటలు ఎండిపోతుంటే అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారు**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ**

**చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని సీతయ్య గూడెం వెంగళరావు ప్రాజెక్ట్ పంట కాలువను బాగు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్కు చేసారు. మంగళవారం ఆయన దామచర్ల గ్రామ శివారులోని ఉన్న వెంగళరావు ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ పంట కాలువ తెగిన ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారులు అలసత్యంగా ఉన్న ప్రభుత్వ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు, పంటలు పండే సమయంలో అధికారులు నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు రైతుల తమ సొంత ఖర్చులతో తెగిన కాలువకు మరమ్మత్తులు చేసుకుంటుంటే అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారన్నారు. ఈ జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎందుకు రివ్యూ చేయడం లేదు అని ప్రశ్నించారు? అధికారుల నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.త్వరలో రైతులతో కలిసి పంటల రక్షణ కోసం ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దిని వేణు, రాజా, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలందరికీ ఇంటి పట్టాలు ఇచ్చి, మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలి

**సిపిఎం సర్వేలో సమస్యల వెల్లడి**

**సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా ఆందోళనలు చేపడతాం**


**సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు**





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని ప్రశాంతినగర్ గ్రామ పంచాయితీ లోని గత తొమ్మిది సంవత్సరాలుగా గిరిజన ఆదివాసి 100 కుటుంబాలు ఎటువంటి ఆధారాలు లేక సరిగా ఇండ్లు నిర్మించుకో లేని స్థితిలో ఉన్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు పేర్కొన్నారు.కరెంటు సౌకర్యం, మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ఆదివాసీలందరికీ ప్రభుత్వం వెంటనే ఇంటి పట్టాలు పంపిణీ చేసి, మౌలిక సౌకర్యాలు ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సమస్యల పై సమగ్రమైన సర్వే నిర్వహించడం జరిగింది. ఆదివాసీలు నివసించే ప్రాంతానికి వెళ్లి వారితో ముచ్చటించారు. సిపిఎం ప్రతినిధి బృందంతో స్థానిక గిరిజనులు వారి సమస్యలు విన్నవించుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం తొమ్మిది సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ రాజకీయ నాయకుల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయని, తప్ప మా బతుకులు మారడం లేదని ఆవేదనతో సిపిఎం ప్రతినిధి బృందానికి విన్నవించుకున్నారు. ఈ ప్రతినిధుల బృందంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, పట్టణ కమిటీ సభ్యులు పప్పుల ప్రమోద్ నాగకృష్ణ, కోడి మురళి ,ఎస్ఎఫ్ఐ నాయకులు వినీల్ ఉన్నారు. వారి సమస్యలు విన్నటువంటి సిపిఎం నాయకత్వం గిరిజన సమస్యలు న్యాయమైనవని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు మంత్రులు చొరవ తీసుకొని ప్రభుత్వం నుంచి రావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పనలో కృషి చేయాలని వారు అన్నారు.

# కోయగూడెం ఓసిలో జరిగే బ్లాస్టింగ్ వల్ల ఇండ్ల గోడలు పగిలి నష్టపోయిన గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలి







సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్

## బొగ్గు డంపింగ్ వల్ల దుమ్ము, బొగ్గు మసి గ్రామం లోకి ,పంట పొలాల్లో రావటం వల్ల అనారోగ్యం పాలవుతున్న ఆదివాసీలు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కోయగూడెం ఓసి లో జరిపే బ్లాస్టింగ్ వల్ల, బొగ్గు డంపింగ్ వల్ల, కిష్టారం గ్రామం లో ఆదివాసీల ఇండ్లు బీటలు వారి ప్రమాదకరంగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కిష్టారం గ్రామం లో సిపిఎం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామం లో సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బొగ్గు మసి, దుమ్ము తో పంటలు నాశనం అవుతున్నాయని, ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ కోసం,సాగు భూములతో పాటు , ఆదివాసీల ప్రాణాలు కూడా కోల్పోతున్నారన్నారు. సింగరేణి సంస్థ మాత్రం భూసేకరణ సందర్భంగా ,మాయమాటలతో గిరిజనులను మోసం చేశారని విమర్శించారు.కిష్టారం గ్రామం లో ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేశారు. దుమ్ము ,ధూళి వల్ల వరి పొలాలు,పత్తి, మిర్చి పంటలు మ ని బా రి పో తు న్నా యు న్నా రు. పంటలు నష్టపోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామం లో చదువుకున్న యువకులకు, భూముల కోల్పోయిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సాగు భూములు కోల్పోయిన వారికి ,కొందరికి ఇంకా నష్టపరిహారం, పునరావాసం అందలేదని, వారికి వేంటనే నష్టపరిహారం, పునరావాసం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, జోగ దశరథ్,చింత రమేష్ బాబు,జబ్బ. రామకృష్ణ, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు. ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్‌తో ఇల్లు పగుళ్లు.... ఓపెన్ కాస్ట్ లో ప్రతిరోజు చేస్తున్న బ్లాస్టింగ్ వలన ఇండ్లు పగుళ్లు వస్తున్నాయని, సింగరేణి యజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని కిష్టారం గ్రామానికి చెందినజోగ స్వప్న. విజ్ఞప్తి చేశారు.వైద్య ఖర్చులు సింగరేణి భరించాలి. కోయగూడెం ఓపెన్ కాస్ట్ వలన వచ్చే దుమ్ము ,దుళివలన వేలాది రూపాయలు వైద్య ఖర్చులు అవుతున్నాయని ,వైద్య ఖర్చులు సింగరేణి యాజమాన్యం భరించాలని కిష్టారం గ్రామానికి చెందిన.చింత .రాంబాయి సింగరేణి కోరారు.

# విత్తనోత్పత్తి కేంద్రంగా కొత్తగూడెం సంఘంను ఎంపిక చేయాలి... మండె





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని నంద తండా గ్రామపంచాయతీ పరిధిలో గల హౌసింగ్ బోర్డులో నీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి కొత్తగూడేం కార్యాలయంలో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశము మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యవర్గ సమావేశం లో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లడతూ ప్రభుత్వం కొత్తగూడెం సంఘం ను విత్తనోత్పత్తి కేంద్రంగా ఎంపిక చేయాలని కోరుతూ కార్యవర్గ సభ్యులు తీర్మానం చేయటం జరిగినదని, మన ప్రాంతంలోని రైతులకు అవసరమైన విత్తనాలు వరి, జిలుగు మొదలగు విత్తనాలు పండించి ప్రభుత్వం కోనుగోలు చేసి రైతులకు సబ్సిడి పై విత్తనాలు సరఫరా చేసే విత్తనోత్పత్తి కేంద్రం గా కొత్తగుడెం సంఘం ను ఎంపిక చేయాలని కోరారు.సంఘం లో రుణం తీసుకొని వడ్డీ చెల్లించని రైతులు వడ్డిలు చెల్లించాలని కోరారు. రైతుల పై ఆర్ధిక బారం పడకుండా పావాల వడ్డిలో ఉంటారని లేని ఎడల అపరాద వడ్డితో చెల్లించాల్సిన పరిస్థితి వస్తూందని తెలియజేసారు. కొత్తగూడెం సంఘం ఎఫ్ పిఒ గా ఎన్నిక చేసినందుకు గాను ప్రభుత్వానికి ధన్యవాదములు తేలియజేస్తూ, త్వరలోనే ప్రతి రైతు వద్ద నుండి రూ. 2,000/– ల చోప్పున సెకరించటం జరుగుతుందని తెలియజేసారు. మరియు ఈ కార్యవర్గ సమావేశంలో సంఘం లో అప్పు తీసుకోని ఇటివల మరణించిన వజ్జా అబ్బులు నామిని అయిన వజ్జా చుక్కమ్మ కు రూ 50,వేలు ఇన్సూరెన్స్ చెక్ ఇవ్వటం జరిగినది.ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాదరావు, సొసైటి డైరెక్టర్లు గుగులోతు చందర్, తీట్ల విజయకుమారి, కర్నాటకపు రాంచందర్ రావు, గుగులోతు విజయ, కంటెం సత్యనారాయణ, సెక్రటరి పండ్ల సారయ్య పాల్గోన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

## లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** పర్యావరణ పరిరక్షణలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో మొక్కలు నాటి పంపిణీ చేయడం జరిగింది.అనంతరం జరిగిన కార్యక్రమంలో లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ పరిశ్రమకంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలో అంతే స్థాయిలో కాలుష్యం తిరుగుతుండడం , వాహన కాలుష్యం వల్ల పర్యావరణానికి ఏ విధంగా హాని జరుగుతుందో ప్రతి ఒక్కరు అనుభవిస్తున్నారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని రానున్న తరాలకి మనం ఇచ్చే గొప్ప బహుమానం అదేనని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ సింగరేణి లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, పర్యావరణ ప్రేమికులు మొక్కల రాజశేఖర్, గ్రామస్తులు యోగా గురువు లు పిచ్చయ్య, జగన్మోహన్ బండారి, నరేష్, రిషి, బీసీ సంఘం నాయకులు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# మూడవసారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాబీర్ పాషా

## ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** సిపిఐ జిల్లా కార్యదర్శిగా సాబీర్ పాషా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి కార్యాలయంలో మంగళవారం ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో సాబీర్ పాషాని ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని సుఖశాంతులతో శాంతి శ్రేయస్సుతో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఇక్బాల్ ఖురేషి,ఎండి అమీర్ ఖాద్రి, అబ్దుల్ రబ్, ఎండి ఖమర్, వెంకయ్య,ఆబిద్ హుస్సేన్, రంజాన్ అలీ, సలీం,ఎల్ఐసి సిరాజ్, జావిద్, బాబు జాని ఖాన్, ఉర్దూగర్ షరీఫ్, ప్రెస్ జమీల్, శ్రీనివాస్ రెడ్డి, ఎండి మౌలానా, రుక్ముద్దీన్, కాశి విశ్వనాథం, 22 వార్డు ఎండి యాకూబ్,22 వార్డు ఇర్ఫాన్,శమ్యుద్దీన్, మోహిన్,ఎండీ , జమాల్, యాకోబ్ ఖాద్రి,హమీద్, జహీర్, ముస్లిం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# దమ్మపేట హైస్కూల్ ఎస్‌పిఎల్, ఏఎస్‌పిఎల్‌గా బాధ్యతలు చేపట్టిన సిద్ధార్ధ్, జాన్ సూరజ్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల జరిగిన ఎస్‌పిఎల్, ఏఎస్‌పిఎల్ ఎన్నికలలో విజయం సాధించిన సిద్ధార్థ్, షేక్ జాన్ సూరజ్ లు మంగళవారం ఎస్‌పిఎల్, ఏఎస్‌పిఎల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి అధ్యక్షతన వారు విధులను చేపట్టారు. అనంతరం విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కెజిబివి కార్మికుల వేతనాలు పెంచాలి- టియుసిఐ

## 282 జీవోను రద్దు చేయాలని 31న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా

## ధర్నాను జయప్రదం చేయాలని ఏదులాపురం గోపాలరావు పిలుపు



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) :** కెజిబివిల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా ఉపాధ్య క్షులు ఏదులా పురం గోపాలరావు డిమాండ్ చేసారు. సోమవారం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ కార్మికులకు పని భారాన్ని పెంచే 282 జీవోను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ నెల 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కెజిబివి లో పని చేస్తున్న కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని ఆరోపించారు.చాలీచాలని వేతనాలతో కార్మికులు తమ కుటుంబాలను పోషించలేకపోతున్నాయని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్మికులకు శాపంగా మారిన జీవోలను రద్దు చేయాలని 31న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చామని, ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని గోపాలరావు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రాయల సిద్ధు,శిరీష ,రమాదేవి,రాధ,స్వరూప, రేణుక,నిర్మల,అరుణ సునీత,కళ్యాణి,స్రవంతి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తోటకూరి శివయ్య

### కండువా కప్పి ఆహ్వానించిన టీపీసీసీ అగ్రనేతలు



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలానికి చెందిన తోటకూరి శివయ్య మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్యల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శివయ్యకు కండువా కప్పిన రాష్ట్ర అగ్రనేతలు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ రాంబాబు, నాయకులు ఫతేమహమ్మద్, మహేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిరెల్లి శాసయ్య మాతృమూర్తి లక్ష్మి పార్థివ దేహానికి నివాళులర్పించిన గిరిబాబు



**జూలూరు పాడు, సూర్య(మేజర్ న్యూస్)** జూలూరుపాడు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త బిరెల్లి శాసయ్య మాతృమూర్తి లక్ష్మి అనారోగ్యంతో మంగళ వారం కన్నుమూసారు. ఆమె మరణించిన సమాచారం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు జూలూరుపాడు లోని శాసయ్య నివాసానికి వెళ్లి లక్ష్మి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను గిరిబాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లూరి రామారావు, కృష్ణ, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్లో యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలి

### ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

### తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు

### ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు




**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) –** ఖరీఫ్ సీజన్లో యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నుంచి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, ఇతరా మంత్రులు అధికారులు యూరియా, డిఏపి ఎలాంటి కొరత లేదని అవసరమున్నంత రైతులకు సరఫరా చేస్తామని ప్రకటన మీద ప్రకటన చేస్తున్నారని ,వాస్తవానికి క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉందని అన్నారు. సహకార సంఘాల, డీసీఎంఎస్ కేంద్రాల వద్ద పాసుబుక్కులు చేత పట్టుకొని రైతులు తెల్లవారుజామునే లైన్ కడుతున్నారని, కిలోమీటర్ల దూరంలో గంటల తరబడి లైన్లో ఉన్నా, తీరా అధికారి వద్దకు వెళ్లగానే ఎకరానికి ఒక బస్తా లేదా రెండు బస్తాలు ఇస్తున్నారని రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఎకరాకి నాలుగు బస్తాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కుంజా పాపారావు, తామ రాముడు, కేసరి వెంకటేష్, తాటి వెంకటేష్, గంగాధర నాగమణి, నాగరాజు, పూనం భవాని, కేసరి పోతురాజు, కేసరి బాలరాజు, తంగేళ్ల మహేష్, ఎస్.కె సైదులు, వెంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ట్రాన్సిట్ హౌస్ కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి కల్పించాలి





### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

### వెల్ఫేర్ జనరల్ మేనేజర్కు వినతి పత్రం ఇచ్చిన నాయకులు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల ట్రాన్సిట్ హౌస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలని, పెండింగ్ లో ఉన్న వేతనం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం కాంట్రాక్ట్ కార్మికులు ట్రాన్సిట్ హౌస్ వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం పర్సనల్ వెల్ఫేర్ జనరల్ మేనేజర్ శ్రీ జివి కిరణ్ కుమార్ గారికి ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కె డబ్ల్యూ కృష్ణఫర్ లు మాట్లాడుతూ సింగరేణి ట్రాన్సిట్ హౌస్ మరమ్మత్తుల పేరుతోటి తాత్కాలికంగా మూసివేశారని దీనివల్ల అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెల రోజుల నుండి ప్రత్యామ్నాయంగా ఎటువంటి ఉపాధి కల్పించకపోవడం వల్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్ చెల్లించాల్సిన జూన్ నెల వేతనం ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సింగరేణి పర్సనల్ విభాగం వెల్ఫేర్ అధికారులు, సివిల్ అధికారులు చర్యలు తీసుకొని ట్రాన్సిట్ హౌస్ ను ఓపెన్ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల కు ఉపాధి కల్పించాలని, వేతనాలు చెల్లించేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు, యూనియన్ నాయకులు అంజయ్య, శేఖర్, కొమరయ్య, వెంకటేష్, రామకృష్ణ, నాగరాజు, సంజీవ్, లక్ష్మి, పాఠీలి, అనసూర్య, సావిత్రమ్మ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాల వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

### బడి బస్సులను పునఃప్రారంభించాలి : పి.డి.ఎస్.యూ



**కొత్తగూడెం టౌన్ ,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మొదలుకొని వివిధ మండలాలలో విద్యాలయాల వద్ద బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని, విద్యాలయాల సమయానుగుణంగా విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, బడి బస్సులను తిరిగి ప్రారంభించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) కోరింది. ఈమేరకు పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్సు డిపో మేనేజర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, రామచంద్ర డిగ్రీ, పీజీ కళాశాలలు అదేవిధంగా పలు ప్రైవేటు విద్యాసంస్థలు అనేకం ఉన్నాయన్నారు. ఇంటి వద్ద పరిస్థితితుల రిత్యా పేద విద్యార్థులు రవాణా సౌకర్యం పెరగడంతో ఎక్కువ మంది విద్యార్థులు గ్రామాలనుండి విద్యాసంస్థలకు హాజరవుతున్నారన్నారు. పట్టణంలోని రామచంద్ర డిగ్రీ కళాశాల పట్టణ చివరలో ఉన్నందున పలు సంక్షేమ హాస్టల్స్ కొత్తగూడెం పట్టణ ఇటు చివరన ఉన్నందువల్ల హాస్టల్ విద్యార్థులు కూడా బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. ఇదేవిధంగా పలు మండల కేంద్రాలలో కూడా డిగ్రీ, ఇంటర్ కళాశాలలు గ్రామాల చివర ఉన్నాయి. కేవలం బస్టాప్ ల వద్ద మాత్రమే బస్సును ఆపటం వలన విద్యార్థులు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. అతికొద్ది బస్సులు మాత్రమే విద్యాలయాల వద్ద ఎప్పుడో ఒకసారి ఆపుతున్నారు. కేవలం కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు మాత్రమే బస్సు సౌకర్యం ఉన్నది. ఈ సందర్భంలోనే గతంలో నడిపిన బడి బస్సు తిరిగి ప్రారంభించాలని, విద్యాసంస్థల సమయానుకూలంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి. భార్గవ్ కె.నిఖిల్ వి. నవదీష్ . సన్నీ. యశ్వంత్ వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


# సింగరేణి సి.ఎండికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ బృందం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజ్మెంట్ డైరెక్టర్, పర్యావరణ ప్రేమికులు బలరాం పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆధ్వర్యంలో జీకే ఓసీలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి.ఎండి బలరాంకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ వారి బృందం ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ బలరాం సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలో క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. అదేవిధంగా అయన స్వయంగా ఇప్పటి వరకు 19775 మొక్కలు నాటడం జరిగిందని, పుట్టిన రోజు సందర్భంగా 225 మొక్కలు నాటి సింగరేణిలోనే చరిత్ర సృష్టించి 20,000 మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడని పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియాలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా గత ఆరేళ్లలో 20 వేలకు పైగా మొక్కలు నాటి సంరక్షిస్తున్న సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్కు విశ్వ గురు వరల్డ్ రికార్డు ప్రదానం చేయడం సింగరేణి సంస్థకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు విప్లవ రెడ్డి, భీముడు, పోశం శ్రీనివాస్, క్రాంతి కుమార్, నాగ మోహన్, కాసర్ల సమ్మయ్య, మల్లారపు కొమురయ్య, గోపు కుమార్, సత్తార్, సీతారామరాజు, భరత్, లక్ష్మణ్ రాజు, దుర్గా సింగ్, కనకం కుమారస్వామి, పవన్, రాజేంద్ర ప్రసాద్, వసంత్, కనకరాజు, ప్రసాద్, కనకం కుమారస్వామి, సాగర్ ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేదవర్గాల ఆశాజ్యోతి బలరాం నాయక్

### సింగరేణి సీ.ఎండీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యెర్రా కామేష్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి పేదవర్గాల ఆశాజ్యోతి బలరాం నాయక్ అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. మంగళవారం సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్ కు జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు గెస్ట్ హౌస్ లోని ఆయన నివాసానికి వెళ్లి జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, న్యాయవాది మారపాక రమేష్ కుమార్ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పేద గిరిజన కుటుంబం నుండి పుట్టి, ఎన్నో సామాజిక, ఆర్థిక అడ్డంకులను ధైర్యంగా తట్టుకొని, ఐఆర్ఎస్ అధికారిగా భారత పరిపాలనా వ్యవస్థలో అడుగుపెట్టి, ప్రస్తుతం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న బలరాం నాయక్ అనిచివేతకు గురైన వర్గాలకు మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. ఆయన బడుగు, బలహీన, గిరిజన వర్గాల అభ్యున్నతికి చీకటి మధ్య వెలుగుగా మారిన వ్యక్తిత్వమని, ఆయన జీవిత ప్రస్థానం, స్ఫూర్తిదాయకమైన పోరాటం ప్రతీ సామాన్య యువకుడికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలి -తాండ్ర వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని ఐక్యవేదిక నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. మంగళవారం తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాత కొత్తగూడెంలో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సంధరఃముగా అయన మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వాతంత్రంలో బీసీలకు అన్యాయం జరుగుతూ వచ్చిందని ఎట్టి పరిస్థితులలో ఈసారి బీసీలకు న్యాయం జరగాలని డిమాండ్ చేసారు. బీసీలకు న్యాయం జరిగే వరకు బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరంతర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నేడు కొత్తగూడెం రైల్వే స్టేషన్ దగ్గర బహుజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మేధావులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



భూపతి శ్రీనివాస్ రావు బీసీ సంఘం జిల్లా కార్యదర్శినాగయ్య, రజక సంఘం జిల్లా నాయకులు భవాని, బీసీ సంఘ నియోజకవర్గ నాయకులు,చర్మకారుల సంఘం వ్యవస్థాపకులు చదలవాడ సూరి, కుంపటి నాగరాజ్, బొట్ల శ్రీనివాస్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తుంపూరి శివ, కూరపాటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి





### కాంట్రాక్ట్ కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందించాలి

### ఏబికేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఏబికేఎంఎస్ కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యుడు పి. మాధవ నాయక్ కోరారు. మంగళవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్‌షాప్ వద్ద పిట్ సెక్రటరీ భూపతిరాజు అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యుడు టీఎస్ పవన్ కుమార్, యూనియన్ ఉపాధ్యక్షుడు రాంసింగ్, బిఎంఎస్ జ్యేష్ఠ నాయకుడు లట్టి జగన్మోహన్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే, ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ వంటి విభాగాల్లో నిపుణులను నియమించి, సత్వరంగా అత్యుత్తమ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం కార్మికుల వైద్య అవసరాల నిమిత్తం కార్పొరేట్ ఆసుపత్రులకు పంపించేందుకు కంపెనీ దాదాపు రూ 150 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ మొత్తాన్ని ఒకసారి పెట్టుబడి రూపంలో ఖర్చు చేసి స్వంత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తే, సంస్థకు దీర్ఘకాలికంగా ఆర్థికంగా లాభదాయకమైపోతుందన్నారు. అలాగే ఈ హాస్పిటల్ ద్వారా సంస్థ కార్మికులకు మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు కూడా నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటే అది ఒక విధంగా సంస్థకు ఆదాయ వనరుగా మారుతుందన్నారు. అలాగే ఉత్పత్తిలో కీలక భాగస్వాములుగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు సంస్థ కల్పించాల్సిన అవసరం ఉందని, ఈమేరకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఎంఎస్ నాయకుడు జీ. వెంకటరెడ్డి,కార్పొరేట్ కార్యదర్శి ఓట్ల గణేష్, ఆఫీస్ కార్యదర్శి ఎం. శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఇనుపనూరి నాగేశ్వరరావు, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చందర్, యూనియన్ నాయకులు రాజమౌళి, వీరకుమార్, బీమా, శ్యామలాల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకం ఒక లాభదాయక వృత్తి

### సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

### 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు తేనెటీగల పెంపకం కిట్లను పంపిణీ

### అతిధులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, సింగరేణి డైరెక్టర్ పా, ఇతర డైరెక్టర్లు







**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** తేనెటీగల పెంపకం ఒక లాభసాటి వృత్తి మాత్రమే కాక పర్యావరణకు మేలు చేసే ఒక మంచి కార్యక్రమమని, 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు ఈ వృత్తిలో ఉచిత శిక్షణ ఇచ్చి, కిట్లను కూడా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన తేనెటీగల పెంపకం కిట్ల పంపిణీ సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో అనేక నిర్మాణాలను సమీప గ్రామాల్లో చేపడుతుందని, అలాగే స్థానికుల ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో ఉచితంగా అందిస్తోందన్నారు. తేనెటీగల వంటి కీటకాలు మొక్కలపై తిరుగుతూ పరాగ సంపర్కానికి ప్రోది చేస్తాయని, తద్వారా వివిధ రకాల పంటలు బాగా పండుతాయన్నారు. కనుక ఇది పర్యావరణకు, పంటలకు మేలు చేసే వృత్తి అని పేర్కొన్నారు. పంటలకు సమీపంలో వీటి పెంపకం చేపడితే మరింత లాభదాయకంగా ఉంటుందన్నారు.ఖర్చుకు వెనకాడకుండా 100 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ అందించాలని, కంపెనీ అందించిన తేనె తొట్టెల కిట్లతో పెద్ద ఎత్తున తేనె ఉత్పత్తి చేయాలని, మార్కెట్లో తేనెకు ఉన్న గిరాకితో లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సమీప ప్రాంత అభివృద్ధికి, ప్రజల జీవనోపాధికి తీసుకుంటున్న చర్యలు అద్భుతమని, కంపెనీ అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ మాట్లాడుతూ తేనెటీగలపై మహిళలకు ప్రత్యేక ఉపాధి అవకాశ శిక్షణ ఇచ్చిన సింగరేణికి అభినందనలు తెలిపారు. తేనెటీగలకు అనువైన తగు పంటలను కూడా చేపట్టాలని, మునగ, వేప, కూరగాయల వంటివి సాగు చేయడం మరింత మేలు కలిగిస్తుందన్నారు.అనంతరం శిక్షణ పొందిన మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సులను, రక్షణ శిరస్త్రాణాలను, చేతి తొడుగులను ఇంకా ఇతర పరికరాలను అతిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, గుర్తింపు సంఘం (ఏఐటీయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ లో ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలి







### వన మహోత్సవంలో పాల్గొన్న సిఎండి బలరాం

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తగూడెం జికేఓసి డంప్ యార్డ్ పై వనమహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సిఎండి ఎన్. బలరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు, చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇప్పటివరకు 19,775 మొక్కలను నాటడం జరిగిందని, నేడు జరిగిన కార్యక్రమంలో 225 మొక్కలను నాటి 20వేలు మొక్కలు నాటుతానని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటా యని తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు మాట్లాడుతూ వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటాడానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. చైర్మన్ ఒక్కరే 20 వేల మొక్కలు నాటి మన అందరికీ ఆదర్శంగా ఉన్నారని, కొత్తగూడెం జీకే ఓసీ డంప్‌పై 225 మొక్కలు నాటడం ద్వారా ఈ రికార్డు సొంతం అవుతుందని ఆ రికార్డును మన కొత్తగూడెం ఏరియాలో నెలకొల్పడం ఎంతో గర్వించదగిన విషయమన్నారు. చైర్మన్ చేసిన మొక్కల నాటే బృహత్పర కృషికి గుర్తింపుగా విశ్వగురు వారు వరల్డ్ రికార్డులో చోటు ఇవ్వడం జరిగిందన్నారు. ఆరేళ్లలో సింగరేణిలో 35కు పైగా చిట్టడవులను సృష్టించి, దేశంలో 20 వేల మొక్కలను నాటిన మొదటి సివిల్ సర్వీసెస్ అధికారిగా రికార్డు నెలకొల్పడం జరిగిందన్నారు. ఇందు నిమిత్తం సర్టిఫికేట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ తో విశ్వ గురు సంస్థ చైర్మన్ ని సన్మానించారు. అనంతరం జిఎం (సిడిఎన్) ఎస్.డి ఎం. సుభాని, చైర్మన్ ఆరేళ్లలో సింగరేణి ఏరియాలలో నాటిన ప్లాంటేషన్ లపై దృశ్యరూపకమున పుస్తకమును రూపొందించి ఆ పుస్తక ఆవిష్కరణను చైర్మన్ చేతులపై చేయించడం జరిగింది. అనంతరం ఈ వన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన వ్యక్తులు మాట్లాడుతూ చైర్మన్ బలరాం కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే మనమందరం వారిని స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి భావితరాల వారికి సమతుల్యమైన వాతావరణం ఇవ్వడంలో తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ,ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రుకొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణగౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, జిఎం ( సిడిఎన్ ) ఎస్.డి ఎం సుభాని, మర్ది కర్ణాకర్ రెడ్డి, ఇంట్రెప్రెనేర్, లిగ్నేంటింగ్ మైండ్స్ స్మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వాక్ ఫర్ వాటర్, సత్యవోలు రాంబాబు, ఎండి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ఎస్ ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జె. గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేఓసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు జికేఓసి ఓసి అధికారులు, ఇతర నాయకులు , సూపర్వైసర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్‌పిసి సిబ్బంది, డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# ఏటీసి కోర్సుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలి.....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలి**
**-ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలి**
**-ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాయిలెట్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై మున్సిపల్ కమీషనర్ లు దృష్టి పెట్టాలి**
**-జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**
**- ఐటిఐ, ఏటిసి ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుధ్య నిర్వహణ, పెట్రోల్ పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఐటిఐ, ఏటిసి సెంటర్ లలో ఉన్న కోర్సుల గురించి జిల్లాలో విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మంగళవారం ఐటిఐ ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుద్ధ్య నిర్వహణ, పెట్రోలు పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో బి.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్ ప్రతినిధులతో కలిసి గుర్తించిన స్థలాలను పరిశీలించి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అనుకూలంగా ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, రఘునాథపాలెం, మధిర, సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలం తహసీల్దార్ల సమన్వయంతో ఎంపిక చేయాలని అన్నారు. ప్లాంట్ నిర్మాణానికి గల అవకాశాలపై రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఐటిఐ, ఏటిసి కేంద్రాలలో మొత్తం 255 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలను కవర్ చేస్తూ ఐటిఐ, ఏటిసి కోర్సుల పట్ల యువతకు అవగాహన కల్పించాలని, వీటికి జెడ్పీ సీఈఓ, మున్సిపల్ కమీషనర్ పూర్తి సహకారం అందించాలని అన్నారు.



ఐటిఐ, ఏటీసీ సెంటర్ లో అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల గురించి చిన్న, చిన్న వీడియోలు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని అన్నారు. ఇంటర్ డ్రాప్ ఔట్ విద్యార్థుల వివరాలను సేకరించి, వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సుల గురించి వివరించి వారికి ఆసక్తి కల్గిన కోర్సులో జాయిన్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల పరిధిలో చదవడం, రాయడం రాని వారిని గుర్తించాలని అదనపు కలెక్టర్ అదనపు డి.ఆర్.డి.ఓ. ను ఆదేశించారు. అక్షరాస్యత పెంచడం పై రిసోర్స్ పర్సన్ కు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన 10వ తరగతి పాస్ కాని ప్రజలకు అవగాహన కల్పించి ఆగస్టు 5 వరకు ఓపెన్ స్కూల్ లో జాయిన్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులను చేసామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎక్కడైనా టాయిలెట్ మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులకు మున్సిపాలిటీల ద్వారా అవసరమైన ప్రతిపాదనలు ఆగస్టు 10 లోపు అందించాలని అన్నారు .మున్సిపాలిటీలలో ఉన్న జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేని పక్షంలో 5 కంప్యూటర్ లతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల వివరాలు, అందుబాటు లో ఉన్న సీట్లపై మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్డీఓ నరసింహా రావు, అడిషనల్ డిఆర్డీవో జయశ్రీ, ఖమ్మం మున్సిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న నేలకొండపల్లి ఏఎంసీ యార్డులో రేషన్ కార్డుల పంపిణీ

**- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**నేలకొండపల్లి :సూర్య మేజర్ న్యూస్:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఈనెల 30న (బుధవారం) నేలకొండపల్లి మండలం ఏఎంసీ యార్డులో మధ్యాహ్నం 03గంటలకు నిర్వహించనున్నారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరుకానున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రేషన్ కార్డు లబ్ధిదారులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖలో పెంచిన సర్వీస్ చార్జీలు వెంటనే తగ్గించాలి

**-ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు వై విక్రమ్ , కార్యదర్శి జిల్లా ఉపేందర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు వేరువేరు కావని రెండు ప్రభుత్వ లు కార్పొరేటర్ అనుకూల మైన చట్టా లను చేస్తూ కార్మికులను డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేసే చట్టాలు చేస్తున్నాయని అదే పద్ధతిలో తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖలో సర్వీస్ ఛార్జీలు పెంచడం వాహనదారులకు,డ్రైవర్లకు చాలా నష్టదైకమని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ 12వేల రూపాయలు ఆటో డ్రైవర్ల చేయలేదని , అలాగే కేంద్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదు కానీ కొత్త చట్టాలను అమలు చేస్తూ వాహన దారులను ఇబ్బందుల గురి చేస్తుంది . భవిష్యత్తులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫె డరేషన్ (ఏఐఆర్ టి డబ్ల్యూఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వై విక్రమ్ , కార్యదర్శి జిల్లా ఉపేందర్ తెలియజేశారు .

## జూలై 31న జాబ్ మేళా నిర్వహణ ....

**-జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**
**-ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 31న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓయాసిస్ ఫర్టిలిటి కంపెనీ, హైదరాబాద్ లో ఒక ఫ్లోర్ కోఆర్డినేటర్ పోస్ట్, ఆర్ట్ కోఆర్డినేటర్ ఒక పోస్ట్, పేషెంట్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్ 2 పోస్ట్ లు (మహిళలు), బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ (మేల్ ) 2 పోస్ట్ లు, అడ్మిన్ ఎగ్జిక్యూటివ్ (మేల్) ఒక పోస్ట్, ఒక పేషెంట్ కౌన్సిలర్ (మహిళలు) ఏదైనా డీగ్రి విద్యార్హతతో, 2 స్టాఫ్ నర్స్ పోస్టులు ఏ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం, బి.ఎస్సి నర్సింగ్ విద్యార్హతతో, 2 ఫార్మాసిస్టు పోస్ట్ లు డిప్లోమా లేదా డీగ్రి ఇన్ ఫార్మసీ విద్యార్హత ఉండాలని అన్నారు. ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని అన్నారు.మధుకాన్ షుగర్, పవర్ ఇండస్ట్రీలో ట్రైనీ అసిస్టెంట్ (బి.ఏ/ బికాం), ట్రైనీ ( ఐటిఐ ఫిట్టర్), ట్రైనీ కెమిస్ట్ (బి.ఎస్సి కెమిస్ట్రీ), జిఈటి (బీటెక్) విద్యార్హతతో 24 పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని, వీటికి దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనం ఉంటుందని తెలిపారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలో 50 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయని వీటికి 20 నుంచి 35 సంవత్సరాలు గల పురుషులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చుని, ఏదైనా డిగ్రీ విద్యార్హత సరిపోతుందని, వేతనం 20 వేల 688 రూపాయలతో పాటు పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ లభిస్తాయని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 86 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆగస్టు 21లోపు మైనారిటీలు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి...

**-జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పురందర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమీషన్, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి 4 నెలల పాటు బేసిక్ ఫౌండేషన్ శిక్షణను అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్నామని, ఆగస్టు 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డా. బి. పురందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆఫ్ లైన్ ద్వారా డిగ్రీ పూర్తి చేసుకున్న అర్హులైన మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హత గల మైనారిటీ అభ్యర్థులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని 2వ ఫ్లోర్ ఎస్ -29 లో ఉన్న జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆగస్టు 21 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తుతో పాటు విద్యార్హతల సర్టిఫికెట్లు జతపరచాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కెసిఆర్ తోనే నా పయనం...

**-పార్టీ మారాల్సిన అవసరం నాకు లేదు....**
**-తనకు బ్రోకర్ రాజకీయాలు తెలియవన్న పెంట్యాల పుల్లయ్య...., -కుటిల రాజకీయాలు ఎలా ఉంటాయో ఇప్పుడే తెలిసిందని వ్యాఖ్య......**
**-తాను పార్టీ సిద్ధాంతాల కోసం పని చేసే వ్యక్తినని వెల్లడి .......**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
బిఆర్ఎస్ పార్టీ జిల్లా నేత, చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య కాంగ్రెస్ లో చేరబోతున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ వార్తలపై పెంట్యాల పుల్లయ్య స్పందిస్తూ... పార్టీ మారాల్సిన అవసరం తనకు లేదని చెప్పారు. తనకు బ్రోకర్ రాజకీయాలు తెలియవని అన్నారు. కుటిల రాజకీయాలు ఎలా ఉంటాయో తనకు ఇప్పుడే తెలిసిందని చెప్పారు. తాను పార్టీ సిద్ధాంతాల కోసం పని చేసే వ్యక్తినని అన్నారు. తన రాజకీయ జీవితం మొత్తం ప్రజాసేవ కోసం పనిచేశానని తనపై ఏనాడు పోలీస్ స్టేషన్లో ఒక కేసు కూడా నమోదు కాలేదని ప్రస్తుత ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు మోపి నన్ను ఇబ్బంది పెట్టాలని చూస్తుందని ఇలాంటి వాటికి భయపడే వాడిని కాదని రోజుల్లో వారికి మండల ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కమ్యూనిస్టు భావజాలంతో పెరిగిన తను దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీలో చేరి మండల ప్రజలకు ఎంత సేవ చేశానో ప్రతి ఒక్కరికి తెలుసునని తెలంగాణ ఏర్పాటు అనంతరం ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై అభిమానంతో బిఆర్ఎస్ పార్టీలో చేరానని దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి రైతు సంక్షేమ పథకాలను కేవలం తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో మాత్రమే అందించగలిగారని అటువంటి మహానాయకుని దగ్గర మాత్రమే పని చేస్తానని పార్టీలు మారవలసిన అవసరం తనకు లేదని అన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఏఎన్ఎం సీత



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోల్ తండాలో గ్రామంలో మంగళవారం జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు ఏఎన్ఎం సీతా పంచాయతీ కార్యదర్శి ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో ఇంటింటి తిరుగుతూ సర్వే చేస్తూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మంగళవారం గోల్ తండా గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగునీరు వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతోనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. వానకాలం పరిశుభ్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. సీతా పంచాయతీ కార్యదర్శి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# కట్టె కాలే వరకు కెసిఆర్ తోనే ఉంటాం.....

**-పెంట్యాల పుల్లయ్య చింతకాని మండల అధ్యక్షులు**
**-కాంగ్రెస్లో చేరిన వారే ఎందుకు ఈ పార్టీలో చేరాము నాయనా అనుకుంటున్నారు.....**
**-వాచేపల్లి లక్ష్మారెడ్డి ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు.**
**-ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారు....**
**-చేబ్రోలు మల్లికార్జున రావు బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు.**
**-స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతాము.....**
**-పోట్ల ప్రసాద్ ముదిగొండ మాజీ రైతు బంధు కన్వీనర్.**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
ఇటీవల మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నారంటూ వదంతులు వస్తున్న నేపథ్యంలో చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో చింతకాని బోనకల్ ముదిగొండ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకుల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ ను ఉద్దేశించి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులను ప్రజలను గోస పెడుతుందని, స్వయానా ఉప ముఖ్యమంత్రి, నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా వ్యవహరిస్తూ ఆనాడు ఎన్నికల్లో గెలవడం కోసం గ్యారెంటీ కార్డులు పేరుతో బాండ్ పేపర్ రాసిచ్చి అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో చెప్పిన పథకాలన్నీ అమలు చేస్తామని అబద్ధపు బాండ్ పేపర్లు, గ్యారెంటీ కార్డులతో ప్రజలను మోసం చేశారని రానున్నది బిఆర్ఎస్ పార్టీ, స్థానిక సంస్థల్లో ఓడిపోతామని భయంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను పార్టీ మారాలని ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని, నీ ప్రలోభాలకు లొంగే బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు లేరని కెసిఆర్ వెంటనే నడుస్తామని దృఢ సంకల్పంతో ఉన్నారు, ఏది ఏమైనప్పటికీ ఉపముఖ్యమంత్రి స్థాయిలో ఉండి స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓడిపోతే రాష్ట్రంలో పరువు పోద్దనే భయంతో ఇలాంటి కవ్వింపు చర్యలు చేయడం వారి స్థాయిని దిగజార్చు స్థాయిని మానుకొని మహిళలకు మహాలక్ష్మి, పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం, బాలింతలకు కేసీఆర్ కిట్టు, నిరుద్యోగ భృతి, లాంటి పథకాల అమలుపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు వెంకటరామయ్య గద్దం వెంకట్. బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, మాజీ ఎంపిటీసీ పచ్చ సీతారామయ్య, మాజీ సర్పంచ్ దేవిడ్, గద్దం శ్రీను, తోట ధర్మ, బంధం నాగేశ్వరావు, చావ హనుమంతరావు, కాకాని శీను,పారప్రసాద్, వెంగళ కనకయ్య తదితర బిఆర్ఎస్ పార్టీ చింతకాని,బోనకల్,ముదిగొండముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## గ్రామ శాఖ అధ్యక్షులుగా కల్లేపల్లి రమేష్ ఏకగ్రీవం

**-ఉపాధ్యక్షులుగా మెరుగు బద్రి**




**కల్లూరు, జులై 29(సూర్య న్యూస్)**
మండల పరిధిలో ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయతీ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల విశ్వనాథం, రావి పాపారావు, చింతకాయల పుల్లారావు,చిలకా మునిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా కల్లేపల్లి రమేష్,ఉపాధ్యక్షులుగా మెరుగు వీరబద్రరావు,ప్రధాన కార్యదర్శిగా తిరుమల శెట్టి రాఘవ రావు, కోశాధికారిగా ఎక్కిరాల కృష్ణ, సహాయ కార్యదర్శులుగా చింతకాయల మారేష్,వాసం వెంకటేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు 16మందిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు అప్పజెప్పిన బాధ్యతను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని శక్తి వంచన లేకుండా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ అవకాశం కల్పించిన నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గ్రామ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కూసుమంచి శివాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రత్యేక పూజలు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :**
కూసుమంచి మండల కేంద్రంలోని పురాతన కాకతీయుల కాలంనాటి శివాలయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మంగళవారం దర్శించుకున్నారు. మంగళవారం ఉమ్మడి ఖమ్మంజిల్లా పర్యటనలో భాగంగా ఆయన కూసుమంచి శివాలయాన్ని సందర్శంచారు. ముందుగా జిల్లా, మండల బీజేపీ నాయకులు నాయకన్ గూడెం వద్ద ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కాముని శ్రీకాంత్, ఆలయ సిబ్బంది రాందాస్, ఆలయ కమిటీ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రరావుకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మండల నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, గద్దం వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్వర్యంలో మొక్క నాటారు. ఆ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవ రావు, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, నున్నా రవి కుమార్, ఈవీ రమేష్, నంబూరి రామలింగేశ్వర రావు, వినోద రావు, విద్యాసాగర్ రావు, గల్లా సత్యనారాయణ గద్దం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నేటి మంత్రి పర్యటను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన ను విజయవంతం చేయాలని ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ,రజక సంఘం రాష్ట్ర నాయకులు పగిళ్ల పృధ్వీ కోరారు.మండలం లోని రాజేశ్వరపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మండలం లోని మండ్రాజుపల్లి, చెరువుమాధారం, బోదులబండ,నేలకొండపల్లి గ్రామాలలో జరిగే మంత్రి పర్యటన లో పాల్గొనాలని సూచించారు.మండల కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ను చేపడుతున్నట్లు తెలిపారు. కావునా లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు. తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డి చోరవతో పాలేరును సస్యశ్యామలం చేస్తున్నారని అన్నారు.